ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. HV 37

ఉదయం ★★★ Telephones: 14211

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

121844

సంపుటి 15
సంచిక 267

విజయవాడ, ఏప్రిల్ 1, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.
వెల: 60 పైసలు

వరంగల్లులో మహావీరుని విగ్రహం

వరంగల్, మార్చి 31—క్రితం వారం ఇక్కడ ఒక ఇంటికి పునాదులు త్రవ్వుతుండగా మూడు అడుగుల పొడవుగల మహావీరుని విగ్రహం బయటపడింది. సున్నని నల్లరాతిలో చేయబడిన ఈ విగ్రహాన్ని స్థానిక శైవవర్తకుడు తన ఇంటికి తీసుకువెళ్ళాడు. అయితే, తహసిల్దారు ఈ విషయంతెలిసినవెంటనే విగ్రహాన్ని స్వాధీనంచేసుకుని కలెక్టరు కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం వుంచారు

10 లక్షలకుమించి వ్యయమైన వంతెనలపై ప్రయాణించే వాహనాలకు పన్ను: శాసనసభలో బిల్లుఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— పదిలక్షల రూపాయలు అంతకుమించిన వ్యయంతో నిర్మించిన వంతెనలు దాటి ప్రయాణంచేసే వాహనాలపై పన్ను విధించే బిల్లుకు నేడు శాసనసభ ఆమోదం తెలిపింది.

ఈ బిల్లుకో స్కూటర్లు, కార్లు ట్రాక్టర్లు, ట్రక్కులకు వేరువేరు మొత్తంగా పన్ను నిర్ణయించబడింది. రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ దుగ్గిమోలు వెంకట్రావు బిల్లుపై చర్చకు సమాధానం చెబుతూ, ప్రణాళికా పెట్టుబడిగా కాని, ప్రణాళికేతరంగా కాని వంతెనలు నిర్మించేందుకు ప్రభుత్వం తగిన ధనం కేటాయించలేకపోవటంవల్ల పెద్ద వంతెనలపై ప్రయాణించే వాహనాల నుంచి ప్రత్యేక పన్నులు వసూలుచేయాలని నిర్ణయం జరిగిందని చెప్పారు. వసూలు అయిన పన్నును కేవలం వంతెనల నిర్మాణానికి, అప్రోచ్ రోడ్లనిర్మాణానికి ఖర్చుచేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

బిల్లును వ్యతిరేకించిన శ్రీ కె. రంగదాస్ తమ విరసన తెలియజేస్తూ వాకౌట్ చేశారు.

బిల్లుపై ప్రయాణంచేసే రోజు విద్యార్థులకు వాహనాలకు యివ్వవలసిన రాయితీ విషయంలో మం. ఆలోచిస్తాం అనే విషయంలోను ఏయేమార్పు రూపొందించే సమయంలో ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

పన్ను వసూలులో అవినీతికి అవకాశం లేకుండా చూచేందుకు విధిగా డ్రైవర్లు అక్షన్ చేయడం జరుగుతుంది. ఆ విధిగల్లన్ని వాహనాలు కిత్యం ప్రయాణంచేసే ఇంతకుముందే సర్వేచేయడం జరిగిందని మంత్రి శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

ఒకే రోజు రెండు పార్టులు ప్రయాణం చేసిన వాహనాలపై రెండుసార్లు పన్ను విధించకుండా ఒకేసారి ఒకటన్నర రెట్లు విధించడం జరుగుతుందని శ్రీ వెంకట్రావు తెలియజేశారు.

ట్రాక్టర్లను, జీపులను ఈపన్ను నుంచి మినహాయించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ రామశర్మ పేర్కొనగా, కాంగ్రెసు సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ అప్పన్నదొర, వై. వెంకట్రావు ప్రభృతులు బిల్లును సమర్థించారు. శ్రీ ఓంకార్ (సి. పి. ఎం) శ్రీమతి ఈశ్వరీబాయి, శ్రీ శ్రీనివాసులురెడ్డి బిల్లును వ్యతిరేకించారు.

ఎ. బ్రిడ్జివద్ద పన్ను విధింపబడింది బిల్లులో స్పష్టీకరించాలని, వసూలైన మొత్తంలో కొంత స్థానిక సంస్థలకు చెల్లించాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జెస్ కూడా బిల్లు పరిధిలోకి తెవాలని శ్రీ ఎ. శ్రీరాములు సూచించారు.

ఎటా నాడుగువేల పన్ను చెల్లిస్తూ 7200 రూపాయలు పోలీసులకు లంచంగాను, 400 ఆర్. టి. ఎ. ఆఫీసులో లంచంగాను ప్రతి లారీకి చెల్లిస్తున్న వారికి ఇది భారం కాలదని శ్రీ రంగదాస్ ఈ బిల్లును వ్యతిరేకించారు.

ఓడలు లారీకి అరు వేలు లంచం పుచ్చుకున్న పోలీసులు ఈ ఏడు 7200 చేశారు. కాబట్టి శాసనసభలో విమర్శచేసిన అనంతరం ఈ పెంపుదల జరిగిందని శ్రీ రంగదాస్ పేర్కొన్నారు.

రవీంద్రభారతిలో ఉత్సవ నిర్వహణతీరు

అసెంబ్లీలో సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — రవీంద్రభారతిలో విన్న జరిగిన ఉత్తమ నటీనటుల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాలకు హాజరైన లెజిస్లేటర్లతో సహా ఎలుగుబిల్లీ దొరకనందుకు ముఖ్యమంత్రి నేడు శాసనసభలో విచారం వెలిబుచ్చారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు గైకొనవలసివున్న ఆదేశాలు ఎంచేసినవి. జాగ్రత్తతీసుకొనగలమని అయన హామీఇచ్చారు.

తొలుత శ్రీ శ్రీరాములు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకొనివస్తూ ఇలాంటి కార్యక్రమాలకు లెజిస్లేటర్లను ఆహ్వానించి అవమానపర్చినందుకు ప్రభుత్వాన్ని కోరారు.

మొదటి మూడు వరుసలు జడ్జీలకు, ప్రముఖులకు కేటాయించబడినవి. అయితే పిల్లలు స్త్రీలతోపాటు కొందరు ఆ సీట్లను ఆక్రమించినట్లు అయన ఆరోపించారు.

జాగ్రత్తలు తీసుకొనకపోతే హామీ ఇవ్వకపోతే ప్రపంచ తెలుగు మహాసభ అను లెజిస్లేటరు బహిష్కరించగలరని అయన హెచ్చరించారు.

ప్రభుత్వం నిర్వహించే అన్ని పుత్రవాలలోను లెజిస్లేటర్లకు సీట్లు కేటాయించి తరువాతనే ఆహ్వానించాలని శ్రీ శ్రీరాములతో బాటు శ్రీమతి ఈశ్వరీబాయి, శ్రీ శ్రీకృష్ణ కోరారు.

ముఖ్యమంత్రి హామీతో సభ్యులు సమాధానపడ్డారు.

ప్రఖ్యాత సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం. ఎస. సుబ్బలక్ష్మికి పద్మవిభూషణ్ అవార్డును రాష్ట్రపతి శ్రీ అహ్మద్ బహూకరిస్తున్నప్పటి చిత్రం

శ్రీ తులసీదాస్‌పై క్రిమినల్ కేసు ఉపసంహరణ

ప్రభుత్వమే ఉత్తర్వు చేసినట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — శాసనసభ్యుడు శ్రీ మజి తులసీదాస్‌పైన గల క్రిమినల్ కేసు ఉపసంహరణ జరగిన ఉదంతం నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల కాలంలో ప్రస్తావనకు వచ్చింది

క్రిమినల్ కేసులను ఉపసంహరించుతూ ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలు సమంజసమైనవి అవునోకాదో విచారణ జరపడానికి కమిషన్ వేయాలని శ్రీ జైపాల్ రెడ్డి చేసిన సూచనను ముఖ్యమంత్రి తోసిపుచ్చారు.

శ్రీ ఎం నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ శ్రీ తులసీదాస్ పైనగల అభియోగాలు విలబడడానికి తగుపాక్ష్యాలు లేనందువల్ల కేసులను ఉపసంహరించవలసిందిగా ఉత్తర్వు చేసినట్టు పేర్కొన్నారు.

కేసులను ఉపసంహరించడానికి చీఫ్ సెక్రటరీ, ఈ వ్యవహారానికి సంబంధించిన అధికారులు వ్యతిరేకంగా సలహా ఇచ్చినందువల్ల మంచిన పస్ట్‌క్లాస్ మేజస్ట్రేట్ కేసులను ఉపసంహరించడానికి ఒప్పుకుంటే చినమాట నిజమా అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించగా శ్రీ తులసీదాస్ పైన రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టినందువల్ల ఉపసంహరించ వలసిందిగా ఆదేశించినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు

శ్రీ వంకా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెసు వారిపైనగల కేసులనే ఎందుకు ఉపసంహరించుకున్నారని ప్రశ్నించారు.

ఎన్. జి. ఓలపైన, ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పాల్గొన్నవారి పైనగల కేసులను ఉపసంహరించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రతివక్ష నాయకుడు శ్రీ శ్రీకృష్ణ మాట్లాడుతూ, రాజకీయ ఉద్దేశాలతో పెట్టిన కేసులు బయటపడినట్టు ఆరోపించారు. ముఖ్యమంత్రి పేర్కొన్న సందర్భాలులాంటి కేసులను పరిశీలించడానికి యంత్రాంగం ఏదైనా వున్నదా అని అయన అడిగారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేసుల ఉపసంహరణ కారణ విమర్శం గవర్నమెంట్ ప్లీడర్ హైకోర్టుకు హాజరు కాలేదన్నమాట. చీఫ్ సెక్రటరి సైతం కేసుల ఉపసంహరణను వ్యతిరేకించినమాట యదార్థమా అని అడిగారు.

అఫీసర్లు నాట్యం ఇవ్వవలసిన పరిస్థితి వున్నందువల్ల కేసులను ఉపసంహరించవలసినవి ప్రభుత్వమే నిర్ణయం గైకొన్నదని, తదనుగుణంగానే ఉపసంహరణను వ్యతిరేకించవలదని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రభుత్వం ఆదేశించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఇలాంటి వ్యవహారాలలో ప్రభుత్వం అధికారాలను దుర్వినియోగం చేస్తున్నదని శ్రీ ఎ. శ్రీరాములు ఆరోపించారు. అంతిగాక దర్యాప్తుకు కమిషన్ వేయాలని కోరారు

దర్యాప్తుకు కమిషన్ వెయ్యవలసిన అవసరం లేదని అయన స్పష్టం చేశారు.

అప్పటి హోం మంత్రి చేసిన విన్నపాలు సందర్భంగా శ్రీ ఎ. వెంకటరెడ్డి కోరగా అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు

గన్నవరం, వరంగల్లులలో తమ పార్టీ సభ్యులిపైన గల క్రిమినల్ కేసులను ఉపసంహరించగలరా అని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్ ప్రశ్నించారు.

లెజిస్లేటర్ పై కేసులను ఉపసంహరించడం ప్రస్తుత సమావేశంలో ప్రస్తావనకు రావడం ఇది రెండవసారి. మొదటి సారి పాగా పుల్లారెడ్డిపైన గల కేసుల ఉపసంహరణ గురించి ప్రస్తావనకు వచ్చింది.

సభ్యుడు కాని మంత్రి తెచ్చే పాయింట్ ఆఫ్ ఆర్డర్

స్పీకర్ రూలింగ్ వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31- సభ్యుడు కాని మంత్రి సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ తేవచ్చునాలేదా అన్ని సమస్యపై స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి రూలింగును వాయిదా వేశారు.

శ్రీ ఎ. శ్రీరాములు పరికొండరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈ విషయంలో తెచ్చారు.

శ్రీమతి ఈశ్వరీబాయి ప్రసంగిస్తూ వుండగా, శాసనమండలి సభ్యుడైన మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తేవడంలో ఈ వివాదం వచ్చింది

సభ్యుడుకాని మంత్రి పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకొని రాకూడదని శ్రీ ఎ శ్రీరాములు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో అభ్యంతరం చెప్పారు.

ఉభయపక్షాల మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి.

శ్రీ శ్రీరాములు ప్రసంగానికి చీఫ్ విప్ శ్రీ వీరప్ప అంగీకారం కల్పించగా, శ్రీ శ్రీరాములు ఇలా అన్నారు:

"చీఫ్‌విప్ దాన్యరాజు ఏమిటో తెలుసుకోవాలని కోరుకున్నాను" అని శ్రీ వీరప్పతో ఇలా అన్నారు.

"విరుచీప్ విప్‌వలెనాక చీఫ్ విప్‌గా వ్యవహరిస్తున్నారు" అని అన్నారు

శ్రీ శ్రీరాములు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డరును పరిశీలించి రూలింగ్ ఇవ్వడానికి వ్యవధికావాలని స్పీకరు అన్నారు.

కంబోడియన్ ప్రెసిడెంట్ ఇండోనేసియా పయనం

బ్యాంకాక్, మార్చి 31—ఇండోనేసియాలో అధికార పర్యటనకు వెడుతూ కంబోడియన్ ప్రెసిడెంట్ లోన్‌నాల్ థాయ్‌లాండ్‌లో ఉపాపావో విమానాశ్రయానికి నేటి మధ్యాహ్నం రానున్నట్టు ప్రధాన మంత్రి కుక్రిట్ ప్రామోజ్ నేడిక్కడ విలేకరులకు చెప్పారు

తిరుగుబాటుదళాల ముట్టడిలో వున్న నామ్‌ఫెన్‌ను వదలి రెండు ఉపయం లోన్‌నాల్ వెళ్ళగలరని వార్తలు వెలువడిన దశలో కుక్రిట్ ఈ ప్రకటన చేశారు ఉపాపావో విమాన కేంద్రంగుండా ప్రెసిడెంట్ లోన్‌నాల్ ప్రయాణం చేస్తారని ఆయనవెల్లడించారు. కంబోడియన్ నాయకుడు ఎవరూ రాజకీయ ఆశ్రయంకోసం తమ దేశాన్ని అభ్యర్థించలేదని స్పష్టంచేశారు.

ఉపాపావో ఇక్కడికు దక్షిణంగా 176 కిలోమీటర్ల దూరంలోవున్న పెద్దదైన్యాఖిత్ స్థావరం నుంచే నామ్‌ఫెన్‌కు ప్రధానమైన అయుధాలు, ఆహారం సరఫరాలు నిత్యం వాషింగ్టన్ పంపుతుంటుంది.

లోన్‌నాల్ ప్రయాణం వివరాలు ఏవీ ఇంతకుమించి కుక్రిట్ యివ్వలేదు. కంబోడియన్ నాయకులెవరో ఎవరెవరు ప్రయాణిస్తున్నది తమకు తెలియదని కూడా అయన అన్నారు.

ఇలా వుండగా, జినివాలో రెండువారాల పాటు జరిగిన ఒక సమితి సమావేశంలో పాల్గొన్న కంబోడియన్ విదేశాంగ మంత్రి కుక్రిట్ రెండురోజుల అధికార పర్యటనకు నేడిక్కడకు వచ్చారు.

ప్రెసిడెంట్ ప్రయాణ వివరాలు తమకు తెలియవని లిమ్ అన్నారు. ప్రెసిడెంట్ దేశాన్ని విడిచిపెట్టడం వల్ల ఉభయపక్షాల మధ్య సంప్రతింపులకు అవకాశాలు మెరుగుకాగలవని అయన అన్నారు. నామ్‌ఫెన్ అంతర్యుద్ధంగా చేజారిపోదని అయన విశ్వాసం వెలిబుచ్చారు.

నాంఫెన్‌పై రాకెట్ల ప్రయోగం

నామ్‌ఫెన్, మార్చి 31—కంబోడియా రాజధాని నామ్‌ఫెన్‌పై తిరుగుబాటుదళాలు రాకెట్లతో దాడిని నేడు తిరిగి ప్రారంభించాయి

నామ్‌ఫెన్‌లో ప్రెసిడెంట్ లోన్‌నాల్ ప్రయాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అధ్యక్ష భవనంలో నేడు 17 మంది సైనిక ఉన్నతాధికారులను కలుసుకోవలసివున్నది.

మొదటగా ఇండోనేసియాకు. ఆ తర్వాత అమెరికా వెళ్ళనున్న ప్రెసిడెంట్ లోన్‌నాల్. అమెరికా రాయబారి జాన్ గుంథర్ డీన్‌తోను, మంత్రివర్గంతోను చర్చలు జరపవలసి వున్నదని ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు.

ఈ సమావేశాలలో కొన్ని నిర్ణయాలు ఉత్సవాలుగా భావించబడుతున్నవి.

శ్రీ జయప్రకాశ్‌కు అస్వస్థత

టుపనేశ్వర్, మార్చి 31— ఒరిస్సాలో తన వల్లకొండల పర్యటన సందర్భంలో ఇక్కడికి వచ్చిన సర్వోదయ నాయకుడు శ్రీజయప్రకాశ్ నారాయణ్ మూడవరోజున నేటి ఉదయం అకస్మాత్తుగా అస్వస్థతకు లోనయ్యారు. ఇక్కడి ప్రభుత్వ అతిథి గృహంలో మకాం చేస్తున్న శ్రీ నారాయణను డాక్టర్ల బృందం పరీక్షి చేసింది.

శ్రీ నారాయణ్ డాక్టర్ల సలహాపై తన బరహంపూర్ పర్యటనను రద్దు చేసికొన్నట్టు ఒరిస్సా రాష్ట్రం జె. పి. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మదన్ మోహన్ పాహూ తెలియచేశారు.

ఇక్కడ ఉత్కళ్ యూనివర్శిటీలో ఏర్పాటైన ఒరిస్సా విద్యార్థి నాయకుల సదస్సులో శ్రీ నాహూ మాట్లాడుతూ శ్రీ నారాయణ్ నేటి ఉదయం అకస్మాత్తుగా జబ్బు పడ్డారని తమకు అలవటగా వున్నదని శ్రీ నారాయణ్ ప్రియాదుచేయగానే, అయనను డాక్టర్లు పరీక్షించి, పూర్తి విశ్రాంతి తీసికోవలసిందిగా సలహా ఇచ్చారని తెలియజేశారు.

వి. ఎల్. డి. ఉపాధ్యక్షుడు శ్రీ ఓజా పట్నాయక్ తర్వాత మాట్లాడుతూ శ్రీ నారాయణ్ స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురియ్యారని అయన నేటి పాయంత్రం విద్యార్థి నాయకుల సదస్సులో ప్రసంగించవచ్చునని చెప్పారు.

కిరాయి సైనికులు కంగో ప్రధాని హత్య

కటంగా ప్రత్యేక రాష్ట్రం ప్రకటన

కిన్షాసా, మార్చి 31— కటంగా ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిన కిరాయి సైనికులు కంగో ప్రధాని లీయోన్ కిబాను హత్యచేశారు. ఈ విషయం ఇక్కడి రేడియో ప్రకటించింది.

కిబా ఇక్కడికి 1000 కిలోమీటర్ల దూరంలోవున్న కటంగా రాజధాని లుబుంబాలో ఉన్నారు. ఆయన ఆదివారం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు ఆయన్ను కిరాయి సైనికులు కాల్చివేశారు.

కటంగా ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిన కిరాయి సైనికులు కిబాను హత్యచేశారు. ఈ విషయం ఇక్కడి రేడియో ప్రకటించింది.

కిబా ఇక్కడికి 1000 కిలోమీటర్ల దూరంలోవున్న కటంగా రాజధాని లుబుంబాలో ఉన్నారు. ఆయన ఆదివారం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు ఆయన్ను కిరాయి సైనికులు కాల్చివేశారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత నివారణకు కృషి

అమీన్‌సాహెబ్‌పాలెం సభలో బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసారావుపేట, మార్చి 31— "రాబోయే నాలుగు సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ కొరత తీర్చడానికి కృషి జరుగుతున్నది. ప్రస్తుతం వున్న కొరతను అనతి కాలంలో తొలగించడానికి జరుగుతున్న కృషికి ప్రభుత్వం ఎంతగానో దోహదం చేస్తున్నది. అని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు గత 28 వ తేదీన ఇక్కడికి అయిదు మైళ్ళ దూరంలోని నరసరావుపేట తాలూకా అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామ విద్యుత్ సరఫరాకు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

సభకు శాసనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకట్రావు అధ్యక్షత వహించారు. డాక్టర్ నాతాని వెంకటసుబ్బారావు స్వాగతం చెప్పి పెద్దలను వేదికమీదికి ఆహ్వానించారు.

శ్రీ తాతారావును నాగార్జునసాగర్ ప్రాంతంలో వ్యక్తి ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి డా. జె సీతారామయ్య, రైతు ప్రముఖులు శ్రీ బొల్లినేని చంద్రయ్య, చిలకలూరిపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు శ్రీ మాళ్ళ లక్ష్మీనారాయణ తదితర ప్రముఖులు పుష్పమాలలతో సత్కరించారు

శ్రీ తాతారావు తొలుత ప్రసంగించిన వక్తలు ప్రజలకు సమాధానం చెబుతూ, "మన రాష్ట్రానికి 1500 లక్షల హార్స్‌పవర్ అవసరంకాగా ప్రస్తుతం ఏడు లక్షల హార్స్‌పవర్ మాత్రమేవున్నది. అందులో ఎక్కువ భాగం జలవిద్యుత్ ఎనర్జీ అయివుండగా, వర్షాభావంవలన ఎక్కువకాలంపని చేయడం లేదు కొత్తగూడెం, నెల్లూరు థర్మల్ స్టేషన్లపై అధారపడవలసి వచ్చింది. ప్రస్తుతం మనకున్న అన్నిథర్మల్ ఎనర్జీ స్టేషన్లు పనిచేస్తున్నందున ఈ మాత్రం అయినా సరఫరా చేయగలుగుతున్నాయి. ఇతర రాష్ట్రాలలోపోల్చినప్పుడు మనపరిస్థితి మెరుగైనదనం సంతృప్తి చెందడంలేదు. నాగార్జునసాగర్‌లో లక్షయాభై వేల హార్స్ పవర్ మినహా శ్రీశైలం నుంచిరెండు బిగించి పనిచేయించాలని ఆశిస్తున్నాం. కొత్తగూడెంలో ప్రస్తుతం పనిచేస్తున్న రెండు పెద్దకాక మరొక రెండుపెద్ద పనిచేయాలని ఈరోజు వారంరంధాం. వాటిలో ఒకటి వచ్చే ఏడాది ఆఖరుకు, అ రెండవది మరొక అరు మాసాలలో మరొక సెట్టు ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

"ఆ తరువాత నాగార్జునసాగర్, ఆ తరువాత శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టులు పూర్తి అయి పనిచేయడం ప్రారంభిస్తాయి పవర్ స్టేషన్ల నిర్మాణం, ట్రాన్సుమిషన్ లైన్ల

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్ర తీర ప్రాంతంలో రెండు తైవాన్ ట్రాలర్స్ పట్టివేత

భారత జలాలలో చేపలు పడుతున్న సందర్భంలో స్వాధీనం: మద్రాసుకు తరలింపు

మద్రాసు, మార్చి 31— మద్రాసుకు 80 కిలోమీటర్ల దూరంలో కృష్ణపట్నం తీరంలో భారత ప్రాంతీయ జలాలలో చేపలు పడుతున్న రెండు తైవాన్ ట్రాలర్సును భారత నౌకాదళానికి చెందిన ఐ. ఎన్. ఎస్. "దార్శిహక్" నౌక అడ్డగించి, తైవాన్ ట్రాలర్సును మద్రాసుకు తీసుకువచ్చింది

ఈ సంఘటన నిన్న మధ్యాహ్నం జరిగింది.

తైవాన్ ట్రాలర్స్ భారత తీరానికి 6 కిలోమీటర్ల దూరంలోనే చేపలు పడుతున్నవి.

ట్రాలర్స్‌ను, ట్రాలర్స్‌లోని సిబ్బందిని పోలీసులకు అప్పగించారు.

ట్రాలర్స్‌లోని సిబ్బంది ఎట్టి ప్రతిఘటనను ఇవ్వలేదు. ట్రాలర్స్ పై ఆయుధాలు లేవు. ఒక ట్రాలర్‌లో 19 మంది. రెండవదానిలో 17 మంది సిబ్బంది వున్నారు.

సముద్ర ప్రాంతం మ్యాపు తయారు చేయడానికి 'దార్శిహక్' నౌకను వినియోగిస్తున్నారు. ఆ నౌక తైవాన్ ట్రాలర్సును ఎక్కడ కొన్నది.

భారత నౌకకు చెందిన హెలికాప్టర్లు తైవాన్ ట్రాలర్ పై ఎగురుతున్నప్పుడు భారత నౌకా సిబ్బంది ఆ ట్రాలర్స్‌నుపోదా చేశారు.

ఈ ట్రాలర్స్‌ను కస్టమ్స్ కోర్టు అధికారులు పూర్తిగా సోదా చేస్తారు

ట్రాలర్స్‌పైవున్న సిబ్బంది చైనా భాష పరికరాలు కూడా వున్నాయి.

మద్రాసులో మాత్రమే మాట్లాడుతున్నారు. అందుచేత అసలు సమాధానం భారత నౌకాదళం సిబ్బంది పేర్కొనలేకపోయారు.

పత్రికలవారి ప్రశ్నలకు కెప్టెన్ మహేంద్ర సమాధానం చెబుతూ, ట్రాలర్స్ బాట్టులు, డెక్ లాగ్స్‌ను తనిఖీ చేశామని, ఆ ట్రాలర్స్ తెలియకుండా భారతసముద్ర జలాలలోకి రాలేదని, బుద్ధిపూర్వకంగానే వచ్చాయని తేలుతున్నదని అన్నారు.

ఇతర దేశాలకు చెందిన చేపలపట్టే వారు మరొక దేశానికి చెందిన సముద్ర జలాలలోకి రావడం తరచు జరుగుతుంటుందని, భారతజలాలలో నానిరకంచేపలు పుష్కలంగా దొరకుతాయని, ఆ రకం చేపలు తైవాన్ జలాలలో తగ్గిపోయి వుండవచ్చునని, అందుచేత తైవాన్ ట్రాలర్స్ భారత జలాలలో అక్రమంగా ప్రవేశించి వుండవచ్చునని అన్నారు

ఈ రెండు ట్రాలర్స్‌కు తోడుగా "మాతృనౌక" వుండి వుండవచ్చునని, అవి ఈట్రాలర్స్‌కు అవసరమైన ఇంధనం, ఇతర సాంకేతిక సహాయం చేస్తుండవచ్చునని అన్నారు.

సిబ్బంది సాంకేతికంగా "ఆపరేషన్" కింద వున్నారని, దర్యాప్తు జరుగుతున్నదని అన్నారు.

తైవాన్ ట్రాలర్స్ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో వున్నాయి.

ఒక ట్రాలర్‌లో అధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా వున్నాయి.

బీహార్ కాంగ్రెసు పార్టీ నాయకత్వం

ఏకగ్రీవంగా అభ్యర్థి నిరయం జరగగలదట

పాట్నా, మార్చి 31—బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బీరాజ్ కెసరి నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రకాంగ్రెసు లెజిస్లేటరి పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని పార్టీ నాయకత్వానికి అభ్యర్థిగా నిర్ణయించడంలో ప్రస్తుత నాయకుడు శ్రీ అబ్దుల్ గఫూర్ తనలో పూర్తిగా సహకరించగలరని కూడా ఆశిస్తున్నట్టు శ్రీ కెసరి తెలియజేశారు.

ఏప్రిల్ అరవ తేదీన కొత్త నాయకుని ఎన్నిక జరుగుతుంది.

వంటనూనెల ఎరువుల కొరతను తీర్చడానికి జపాన్ సహకారంతో ఒక ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని నెలకొల్పనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ ప్రకటించారు.

కంబోడియన్ ప్రెసిడెంట్ ఇండోనేసియా పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—1969 అక్టోబరు 2 న శిక్ష పడినవారికి వర్తింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—1969 అక్టోబరు రెండవ తేదీన కాని, అంతకుముందు కాని శిక్షపడిన ఖైదీలకు 1975 ఏప్రిల్ 11వ తేదీనాటికి అయిదు సంవత్సరాల శిక్ష అనుభవించిన ఖైదీలను ప్రసంగ తెలుగు మహాసభల సందర్భంగా విడుదల చేస్తారు.

ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి పాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞాపనలను పురస్కరించుకొని ఖైదీలను విడుదల చేస్తున్నట్టు, శిక్షలు తగ్గించుకున్నట్టు వివరించారు

ముఖ్యమంత్రి మరిందు రాయితీలను ప్రకటించారు.

ఏడాది అంతకుమించి శిక్ష అనుభవించిన ఖైదీలకు సంవత్సరానికి నెల రోజుల వంతున రెమిషన్ లభిస్తుంది.

ఏడాది లోపు శిక్ష పడిన ముగ్గురు ఖైదీలకు 15 రోజుల రెమిషన్ లభిస్తుంది.

రాష్ట్రం విధించిన శిక్షపడిన ఖైదీలకు సెక్షన్ 395, 402, 120 బి, 121 నుంచి 130, 350 నుంచి 377 సెక్షన్ల కింద శిక్ష పడిన వారికి ఈ రాయితీలు వర్తించవు.

యావజ్జీవ శిక్ష అనుభవించుచున్నవారు, ఉగాది పండుగ సందర్భంలో విడుదల అయ్యే ఖైదీలు 350మంది పున్నారని ముఖ్యమంత్రి వెల్లడి చేశారు.

ఆయన ఈ ప్రకటన చేయగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీకృష్ణ, శ్రీమతి ఈశ్వరీబాయి సభ్యులతోసహా అన్నిపక్షాల సభ్యులు అభినందించారు.

కుప్పలుంటి వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలను, 60 సంవత్సరాలకు పైబడిన ఖైదీలను విడుదల చేయాలని శ్రీ ఎం. నాగిరెడ్డి సూచించగా ఆ పని ఎప్పుడైనా చేయవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

విడుదల చేసిన ఖైదీలందరికీ జత బట్టలు ఇవ్వాలని శ్రీ సి. వి. కె రావు చేసిన సూచనను పరిశీలించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

నిరవధికంగా అసెంబ్లీ వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— జనవరి 27 వ తేదీన బడ్జెట్ సమావేశం ప్రారంభించిన రాష్ట్ర శాసనసభ నేటి సాయంత్రం నిరవధికంగా వాయిదా పడింది.

సభ వాయిదా పడేముందు స్పీకర్ శ్రీ అర్. దశరథరామి రెడ్డి, రాష్ట్ర అసెంబ్లీ మొత్తం 47 పని దినాలలో 281 గంటల 31 నిమిషాలు పని చేసిందని ప్రకటించారు.

అనుబంధ ప్రశ్నలతో సహా మొత్తం 713 ప్రశ్నలకు సమాధానివ్వడం జరిగింది.

మొత్తం 19 బిల్లులను సభ ఆమోదించింది.

తెలుగు సభల సందర్భంగా ఖైదీలకు కానుక

ఉగాదికి ఐదేళ్ళ శిక్ష అనుభవించినవారికి, 1969 అక్టోబరు 2 న శిక్ష పడినవారికి వర్తింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—1969 అక్టోబరు రెండవ తేదీన కాని, అంతకుముందు కాని శిక్షపడిన ఖైదీలకు 1975 ఏప్రిల్ 11వ తేదీనాటికి అయిదు సంవత్సరాల శిక్ష అనుభవించిన ఖైదీలను ప్రసంగ తెలుగు మహాసభల సందర్భంగా విడుదల చేస్తారు.

ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి పాయంత్రం శాసనసభలో ప్

1975 ఏప్రిల్ 1 మంగళవారం	1975 ఏప్రిల్ 2 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఫాల్గుణ బ॥ పంచమి ఉ॥ 8-04 అనూరాధ: ఉ॥ 7-54 వర్జ్యం: మ॥ 1-34 నుంచి 3-11 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఫాల్గుణ బ॥ షష్ఠి: ఉ॥ 8-41 జ్యేష్ఠ: ఉ॥ 8-11 వర్జ్యం: సా॥ 4-27 నుంచి 6-06 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

వియత్నాంగ్ విజృంభణ

దక్షిణ వియత్నాంలో రెండవ పెద్ద నగరం దానాంగ్ మొన్న జాతీయ విమోచన సేనల కైవసమైంది. అంతకు కొద్ది రోజుల ముందు మరొక పెద్ద నగరం హ్యూ పతనమైంది. అంతకుముందు సెంట్రల్ హైలాండ్స్ అనబడే విశాల ప్రాంతం నుంచి సైగాన్ ప్రభుత్వ దళాలు ఉపసంహరించుకున్నాయి.

దీనితో దక్షిణ వియత్నాంలోని చాలా భూభాగాన్ని సైగాన్‌లోని థియూ ప్రభుత్వం నష్టపోయింది. ఇక దానికి మిగిలినవి తూర్పున కోస్తా ప్రాంతం, మెకాంగ్ డెల్టా ప్రాంతం. ఈ ప్రాంతాలైనా వియత్నాంగ్ విజృంభణకు మరి ఎంతకాలం తట్టుకోగలవో చెప్పడం కష్టం.

పారిస్ ఒడంబడిక తర్వాత దక్షిణ వియత్నాంలో పూర్తిగా యుద్ధ విరమణ అంటూ ఎన్నడూ అమలు జరగలేదు. అడపాతడపా యుద్ధం జరుగుతూనే వున్నది. కాని, ఈ సంవత్సరారంభంనుంచి పోరాటం తీవ్రమైంది. ముఖ్యంగా ఈ నెల 10వ తేదీనుంచి వియత్నాంగ్ దళాలు మరింత తీవ్రంగా విజృంభించాయి.

నిజానికి సైగాన్ ప్రభుత్వ సేనలకు, వియత్నాంగ్‌కు స్థూల దృష్టితో చూస్తే పోలిక లేదు. వియత్నాంగ్ సేనలకంటె ప్రభుత్వ సేనల సంఖ్య మూడు రెట్లు ఎక్కువ. వాటి ఆయుధ సంపద అయిదు రెట్లు హెచ్చు. అయినా, వియత్నాంగ్ సేనలు విజయంమీద విజయం సాధిస్తున్నాయి. కడచిన మూడు వారాలలో ఒక రాష్ట్రాంతర్వాత ఒక రాష్ట్రం, ఒక ముఖ్య పట్టణం తర్వాత ఒక ముఖ్య పట్టణం వాటి స్వాధీనమైనాయి

వియత్నాంగ్ సేనలకు వెన్నిచ్చి తమ సేనలు తిరోగమించడం లేదని, యుద్ధ తంత్రం దృష్ట్యా పోరాటానికి అనువైన ప్రదేశానికి ఉపసంహరించుకొనడమే తమ సేనల ఉద్దేశమని సైగాన్ ప్రభుత్వం ఇటీవల పలుసార్లు ప్రకటించింది, హ్యూ నగరాన్ని వదలి తిరోగమించడానికి కూడా ఇదే కారణ మని అది ప్రకటించింది. "చరిత్రాత్మకమైన పోరాటం ఇప్పుడే ప్రారంభ"మైందని ప్రెసిడెంట్ థియూ మొన్న ప్రకటించాడుకూడా. అయినా, ఈ ప్రకటనలు వెలువడిన కొద్ది రోజులలోనే ప్రభుత్వ సేనలు అతికీలకమైన దానాంగ్‌ను వదలివేయవలసి వచ్చింది.

దానాంగ్‌ను స్వాధీనం చేసుకున్న సందర్భంలో జాతీయ విమోచన సైన్యం చేసిన ప్రకటనను బట్టి సైగాన్ ప్రభుత్వ సైనికులు వేలాదిగా తమ ఆయుధాలతో సహా వియత్నాంగ్ పక్షాన చేరిపోయినట్టు తెలుస్తున్నది. అసలు కడచిన కొద్ది రోజులలో సైగాన్ ప్రభుత్వం విశాల భూభాగాన్ని కోల్పోవడానికి కారణం దాని సేనలు వియత్నాంగ్ పక్షంలో చేరిపోవడమే కావచ్చు. కడచిన రెండు వారాలలో తిరోగమిస్తున్న సైగాన్ ప్రభుత్వ సేనలు 800 కోట్ల రూపాయల విలువగల ఆయుధాలను, సైనిక సామగ్రిని విడిచి పారిపోయినట్టు ఒకవార్త తెలుపుతున్నది. దీన్నిబట్టి 1948-49 సంవత్సరాలలో చైనాలో జరిగిన చరిత్ర ఇప్పుడు దక్షిణవియత్నాంలో పునరావృత్త మవుతున్నట్టు భావించవచ్చు. అప్పటిలో చాంకైషేక్ సేనలు తమ ఆయుధాలతోసహా మూకుమ్మడిగా ఎక్కడపడితే అక్కడ కమ్యూనిస్టు సేనలతో చేరిపోవడం జరిగింది. చైనాలో కమ్యూనిస్టుల విజయాన్ని త్వరితం చేయడానికి ఇది తోడ్పడింది. ఇప్పుడు దక్షిణ వియత్నాంలో కూడా ఇంతే జరుగుతున్నట్టు అనుకోవచ్చు.

మరొక వంక కంబోడియాలో రాజధాని నాంఫెన్‌ను ఖ్మేర్‌రూజ్ సేనలు సమీపిస్తుండగా ప్రెసిడెంట్ లోనాల్ దేశం విడిచి ప్రవాసానికి వెళ్లబోతున్నాడు. ఖ్మేర్‌రూజ్, ప్రిన్స్ సిహనౌక్ సేనలతో రాజీ సంప్రతింపులు ప్రారంభం కావడానికి లోన్‌నాల్ నిష్క్రమణ తోడ్పడగలదని చెబుతున్నారు బహుశా దక్షిణ వియత్నాంలో కూడా ప్రెసిడెంట్ థియూ మరి కొద్ది కాలంలో ఇంతే చెయవలసి రావచ్చు థియూ ప్రభుత్వం అవినీతిమయమని, దాని పట్ల ప్రజలలో, కమ్యూనిస్టు వ్యతిరేకులైన వారిలో కూడా ఏమాత్రం సద్భావం లేదన్న విషయం తెలిసిన విషయమే.

అతడు అధికారంలో వుండగా వియత్నాంగ్ ఏ విధమైన రాజీకి అంగీకరించబోదని కూడా తెలిసిన విషయమే. అమెరికన్ సహాయం ప్రస్తుతం అనిశ్చిత స్థితిలో వుండడమే కాక, ఒకవేళ థియూ ప్రభుత్వానికి అమెరికా ఇతోధికంగా సైనిక, ఆర్థిక సహాయాన్ని అందజేసినా వియత్నాంగ్ విజృంభణను అరికట్టడం కష్టమని కడచిన రెండు మూడు వారాల పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

జినీవా సభలో పాల్గొనడానికి ఇజ్రాయెల్ సమ్మతి

జెరూసలెం, మార్చి 31 — పశ్చిమ ఆసియా సమస్యపై జినీవా మహాసభ తిరిగి ప్రారంభమైతే తాను పాల్గొనగలనని అమెరికాకు ఇజ్రాయెల్ తెలియజేసిందని అధికార వర్గాల ద్వారా వెల్లడైనట్టు ఇజ్రాయెల్ రేడియో మొన్నరాత్రి ప్రకటించింది.

అయితే, అమెరికా మధ్యవర్తిత్వం ద్వారా అరబ్ దేశాలతో చర్చలు కొనసాగించాలన్న విషయంపట్ల ఇజ్రాయెల్ నాయకులు ఇప్పటికీ అప్రమత్తులుగానే వున్నట్టు ఈ వర్గాలు సూచించాయి.

క్రిందటి శనివారంనాడు పశ్చిమ ఆసియాలో శాంతిసాధనకు ఉద్దేశించిన చర్చలను విరమించినట్టు అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ ప్రకటించాడు. జినీవా మహాసభలో పాల్గొనడానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని కూడా క్రిందటి బుధవారంనాడు ఆయన తెలియజేశాడు.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి సమగ్ర పరిష్కారాన్ని అన్వేషించడానికి జినీవా సభ పదిహేను మాసాల క్రితం ప్రారంభమై వాయిదా పడింది.

ఆచరణలో స్త్రీ, పురుష సమానత్వ సిద్ధాంతం

స్త్రీల హక్కులు, సమానత్వం అన్న అలోచన వచ్చినప్పుడల్లా మాతాపయ్య జ్ఞాపకంవస్తాడు. ఛండశాసనుడన పేరుతెచ్చుకొన్న మా తాతయ్య అమ్మమ్మ దగ్గర పిల్లిపిల్లే అయినా, ఆయన మాటలు కోటలు దాటడమేకాదు ఆడవాళ్ళ హక్కులను అడపాతడపాగానికి అణాదోక్కెగా కూడా వుండేవి.

"ఆడది, మగవాడూ సమానం ఎలా అవుతారు నీ మొహంగాని. హాయిగా కొంపలోపల వుండి, వంటా వార్పూ చేస్తూ, పిల్లల్ని కంటూ వుండాలి ఆడాళ్ళు. అదే వాళ్ళకి అందం" అనేవాడు.

సరిగ్గా ఇలాంటి మా తాతయ్యను మించిన పురుష పుంగవుడు ఈ ఆధునిక యుగంలో కనిపిస్తాడా? అన్న అనుమానానికి అవకాశం లేకుండా "హీ రిగ్స్" మహాశయుడు అవతరించాడు. ఆడదాన్ని ఎక్కడ వుంచాలో మొన్న ఈ మధ్యనే వివరంగా తెలియజేశాడు. "ఆడది మగవాడికి ఎన్నటికీ సమానంకాదు" అనేసి వూరుకోలేదు దాని రిగ్స్. She should be kept in side the four walls of the kitchen, banefoot and pregnant అన్నాడు. శ్రీ న్యాయం త్రోయిమ్ పురోగమనాన్ని తిరోగమింపజేసి పాతకాళ్ళ వెనక్కి వాళ్ళని నెట్టేస్తాను" అన్నాడు. ఆ ప్రయత్నంలోనే అందుకనే జినీవ కిచింగ్‌ని ఛాలెంజికి పిలిచాడు. బిల్లీజీన్ ఛాలెంజిని ఎదుర్కొని మహిళా లోకపు పరువు కాపాడింది. పోటీ అట గెలిచింది. ఆడదానికుండే సహజ సౌశీల్యంలో "నేనీ ఆట ఆడడానికి కారణం మగవాళ్ళ కంటే మేము ఎక్కువ అని నిరూపించడానికికాదు. దాని రిగ్స్ వంటి అహంద్వారాలను, సంకుచిత స్వభావులను పనాల్ చేయడానికి మాత్రమే"అని అంది.

స్త్రీ పురుషులు ప్రకృతిలో సం — సగం. ఏ ఒక్కరైనా సంపూర్ణత పొందాలంటే రెండు భాగాలూ సమానమేనని గుర్తించి తీరవలసిందే.

నేడు ప్రపంచంలో అతి ప్రాముఖ్యత వహించిన రాజకీయ పారంగతులు ముగ్గురూ మహిళలే. వారి దాకవక్యాన్ని ప్రపంచాధినేతలు కొనియాడుతూనే వున్నారు కాని, మన పురుషవర్గం మటుకు తలూపేసి, ఎక్కడకు తిరిగేసే దొంగనవ్వులు నవ్వుకుంటాడు, ఆడదాని మాటలే అన్నట్టు.

ఇలాంటి నోటి దురుసువారిని, మా తాతయ్య వంటి వితండవాదులను నోరు మూయించడానికి అక్కడక్కడ బిల్లీజీన్ వంటి మహిళలు వుంటూనే వుంటారు. మొన్న ఈమధ్య రాజకీయాలలో తలమునకలుగావుండే ఒకామె నవ్వుతూ 'అధికార పథంలో బ్యాలెన్స్ సరిగ్గా వుండాలంటే ఆడామగా సమానమని ఒప్పుకోక తప్పదు. అధికారానికి, దాన్ని చెలాయించడానికి అలవాటుపడ్డ పురుష ప్రాణం వాటిని హద్దులలో వుంచుకోవలసిన అవసరం వచ్చినప్పుడు ఇలా కాస్త గిలగిలలాడిడం తప్పదు అన్నారు.

నిజమే మరి. తరతరాలుగా ప్రపంచంలో ఆడదాని స్థానం దిగనాసిల్లుతూ వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే ఈ మధ్య ఒక పెద్దమనిషి నన్ను నిలదీసి "నీ ధోరణి నాకేం నచ్చలేదు" అన్నాడు. ఆయన ఛాటి మాటల్లో ఎంత చెప్పినా మీకు అర్థం కాదు. దాని సారాంశం మటుకు చెప్పగలను. ఆయన గోల- ఆడవాళ్ళు ఎప్పుడూ బిడుగు జీవాలే నని ఒప్పుకోమంటాడు. వాళ్ళకు 'లజాంగి' అని ఎందుకు పేరొచ్చిందంటాడు? ఆధారం లేకుండా బ్రతకలేమని కనుక అంటాడు. అంతే—కాదుటదాలా బాలా స్థూలంగాను, సూక్ష్మంగాను పరిశీలించిన మీదట—అసలు ఆడదిలేకుండా మగవాడు ప్రత్యేకగాడు, ఆడదే దిక్కు లేకుండాపోయింది — అని తేల్చారట. 'ఏకా రమతి కామిర్యే' అన్న శ్లోకానికి అర్థం తెలుసా? అది తెలిసి ఇంకా మీరు మేము సమానమని ఎగురుతారేమిటి? తెలిసి తక్కువ తనం కాకపోతే-అన్నాడు.

వట్టుమనిపదిరాళ్ళు సంపాదించేవరికి ఆడదానికి కన్ను నెత్తికెక్కుతాయిట. "నాల్గురాళ్ళుసంపాదించగానే మగవాడికి ఆడది నాటిదై పోతుందా? చదువు పద్యాలు నేర్పిందాం. పోనీ, అవి ఉద్యోగాలు చేయనిస్తున్నాం. పూరేగనిస్తున్నాం. అదిరించి అందరం ఎక్కనిస్తున్నాం. అంతమాత్రం చేత మీదు మాలో సమానం ఎలా అవుతారమ్మా నీ వెర్రిగాని" అన్నాడు.

తరతరాలు దానిపత్యానికి, సంకెళ్ళకు అలవాటుపడిపోయిన ప్రాణిని కనుక ధైర్యంగా నిలదీసిన కింగ్‌లాగా అనలేకపోయాను. ఈ రకం ధోరణి పెద్దతరంలోనే కాదు. నేటి యువతరంలో కూడా వుంది. ఇదే నాకు హాస్యాస్పదంగా తోస్తుంది. "మి గోలంటే తప్పించి ఆడదాన్ని నీడంగా చూస్తున్న రమణి పిండు. మీరు రెక్కగొట్టి ఇలాంటి పోటీ తత్వం నారికోకాకి నూరోసారు సంపు తోంటుంటాం. ఆడదాని కున్న స్థానాన్ని పోగొడుతున్నారు. అంటూ రంకెలు వేశాడొక విద్యార్థి నాయకుడు ఈ మధ్య. ఇవన్నీ నిన్నాక కూడా స్త్రీకు సమానత్వం అంటూ గొంతు చించుకోవడం కంఠశోషేనని తెలిసీ వూరుకోలేను నేను. మగవాడు చేసే పనే ఆడది చేసినా దానిని విలువ ఎక్కువదిగా, అసలు శ్రమసదనక్కరలేదిగా అంచనా కడతా రెందుకు?"

సర్వే సర్వత్రా ఆడదనగానే ఈ రకం చిన్న చూపు జీర్ణించుకుపోయింది దేశంలో. ఆడవాళ్ళు ఈ సంపులో రెండవ తరగతి పౌరులుగా చూడబడుతున్నారన్నది ఎంత నిజం అయినా ఒప్పుకోరు. కాని, ఆడవాళ్ళు పోటీకి దిగడంవల్ల మగవాళ్ళలో ఉద్యోగ సమస్య ప్రబలిపోతున్నదని వాపోతాడు ఆడపిల్లలు కాలేజి చదువులకు ఎగబడ్డంవల్ల పీల్లు పేద మగవాళ్ళకు కష్టతరమైపోతోంది అని వాపోతాడు.

"ఇంకా నయం. ఆడవాళ్ళు గాలి ఎక్కువగా పీల్చేయడంవల్ల మగవాళ్ళకు ప్రాణవాయువు కొరత ఏర్పడుతోందని. తండ్రి తిట్టియడంవల్ల దేశంలో కడుపు వచ్చినవాడలోందని పబ్లిక్‌గా అనడంకు సంతోషించమంది ఒకవేళ ఇవన్నీ విన్నాక నాకో కోరిక కలిగింది. ఒక్క వారం రోజులైనా మగవాణ్ణయిపోయి. వాళ్ళమధ్య తిరుగాడి అంతరాంతరాలలో దీన్ని ఆడదాన్ని ఎలా అంచనా వేస్తున్నారో తెలుసుకుంటే బాగుండునని పించింది.

ఈ మధ్య ఉద్యోగినులైన స్త్రీలమీద వ్యాసం వచ్చింది. ఒక ఆడది ఉద్యోగంలో ప్రవేశించిందంటే—ఒక కుటుంబం వస్తువదుతుందన్న మాటే అని నిర్ణయించేకాడా వ్యావహర్త అదే ఉద్యోగం ఒక పురుషుని కిచ్చి వుంటే ఒక కుటుంబం పోషింపబడేది. అంతేకాని, ఒక ఉద్యోగిని వెనుక కూడా బాధ్యత ఉంటాయని. అవే ఈమెను ఉద్యోగం వైపు తోస్తాయని ఓ క్షణంపాటు ఆలోచించినా—తోచేవి. అన్నం కుటుంబాల బాధ్యతలు. తమ్ముళ్ళ చదువు పంధ్యలు. చదువు పంధ్యలే కాదు—తమ సంపాదనలను కూడా పూర్తిగా పెచ్చించే ఉద్యోగినులు ఎందరెందరో వున్నారు. వయస్సులో పెళ్ళిసంగతి కూడా తలపెట్టక తమ కుటుంబాలకే జీవితాలను అంకితం చేసిన స్త్రీలు ఎందరో వున్నారు.

ఎవరైనా అడిగిచూడండి. 'సంపాదించే కూతురు నయమా కొడుకు నయమా' అని. సంపాదించేది కొడుకైతే నయమా కూతురు నయమా' అని. సంపాదించేది కూతురైతే కొడుకు అక్రమం కాకపోతే సంపాదించి పెట్టే విషయంలో కూతురే నయం అనుకుంటారు. కొడుక్కి వున్న బద్ధకం కూతురికి వుండదు కొడుక్కి వున్న స్వార్థం కూతురికి వుండదు.

బండి చక్రాలు రెండూ సమానంగా వున్నప్పుడే క్రమ లేకుండా సాగుతుంది బండి. అది తెలిసే సమాజం అనే బండిలో ఒక చక్రం అనదగిన ఆడవాళ్ళకు ఇంతకన్నా విలువనిచ్చి హక్కులు కామిచ్చినమెరకే. నమకునే అహంభావం కారణంగా వర్తమానంలో కుమిలిపోయేది స్త్రీ జాతే అయినా భవిష్యత్తులో కుంగేది సంపుమే

(సశేషం)

శ్రీమతి
కె. రామలక్ష్మి

ఆర్. టి. సి. జూనియర్ క్లర్క్ ఉద్యోగాలకు వయఃపరిమితి

30 ఏళ్ళకు హెచ్చించాలని శాసనసభలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—రోడ్డురవాణా సంస్థలో జూనియర్ గుమస్తాల ఉద్యోగార్హత వయస్సును 25 నుంచి 30 సంవత్సరాలకు పెంచాలని శాసనసభలో నేడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, శ్రీ పీఎల్‌పాల్ తదితరులు కోరారు. ఈలోగా, త్వరలో జరగనున్న రిక్రూటుమెంటును నిలిపివేయాలని కూడా వారు కోరారు.

సూచనను పరిశీలించడానికి రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు అంగీకరించారు. కాని రిక్రూట్‌మెంటును నిలిపివేయడానికి ఆయన అంగీకరించలేదు. ఉద్యోగార్హత వయస్సును 28 సంవత్సరాలకు పెంచే అంశం ఇదివరకే ఆర్.టి.సి. పరిశీలనలో వున్నదని మంత్రి చెప్పారు.

కొంతకాలం క్రితం ఆర్. టి. సి. బోర్డులో సభ్యుడుగావున్న శ్రీ పి. రామచంద్రాంధ్రి, రిక్రూట్‌మెంట్ కమిటీ వయస్సు పరిమితిని 30 సంవత్సరాలకు పెంచాలని సిఫారసు చేసిందని, దానిని ఆర్. టి. సి. బోర్డు ఆమోదించిందని, కాని, ఆనరతి మేనేజరు ఈ విషయమై ఎట్టి నిర్ణయం తీసుకోకుండావున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ సిఫారసును ఆమోదించిందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని, వెంటనే ఫైల్ తెప్పించి, పరిశీలించగలమని హామీ యిచ్చారు.

తెనాలిలో బస్‌స్టాండ్

అంతకుముందు శ్రీమతి డి. ఇందిర ప్రశ్నకు రవాణా మంత్రి సమాధానమిస్తూ, పదిలక్షల రూపాయల వ్యయంతో తెనాలిలో బస్‌స్టాండు నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నట్టు చెప్పారు.

కడచిన ఎడెనిమిది సంవత్సరాలుగా తగిన స్థలం కొనడం ఆర్. టి. సి. అన్వేషిస్తున్నదని, ఇప్పుడు మునిసిపాలిటీ స్థలం ఇవ్వడానికి అంగీకరించినందున, నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

రెండేళ్ళ క్రితమే మునిసిపాలిటీ స్థలం ఇచ్చి వుంటే బస్‌స్టాండ్ నిర్మాణాన్ని చేపట్టడంలో ఆర్.టి.సి. జాప్యం చేస్తున్నదని శ్రీమతి డి. ఇందిర, శ్రీ ఎన్. వెంకటరత్నం ఫిర్యాదు చేశారు.

ఈ ప్రతిపాదనను విడనాడవలసిందిగా రాజకీయ ఒత్తిడి ఏమైనా వస్తున్నదెమో శ్రీ వెంకటరత్నం తెలుసుకోగోరారు.

అలాంటి ఒత్తిడులేమీ లేవని మంత్రి స్పష్టంచేస్తూ, జాప్యానికి కారణాలను వివరించారు.

తెనాలి బస్‌స్టాండులో సౌకర్యాలు లేక ప్రయాణీకులు ఎక్కువ ఇబ్బందులకు లోనవుతున్నారని శ్రీమతి ఈశ్వరీబాయి కూడా ఫిర్యాదు చేశారు.

డాక్టర్ కిసింజర్‌చే రాజీనామా ఆలోచన విరమణ

ప్రెసిడెంట్ ఫోర్డ్ అభ్యర్థనకు విదేశాంగ మంత్రి సమ్మతి

పామ్‌స్ప్రింగ్స్, మార్చి 31— అమెరికా ప్రెసిడెంట్ ఫోర్డ్ కనీసం తన ప్రస్తుత పదవీకాలం పూర్తి అయ్యేవరకు విదేశాంగ మంత్రిగా కొనసాగాలని కోరగా, డాక్టర్ హెన్రీ కిసింజర్ అందుకు అంగీకరించినట్టు విన్నవైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ శ్రీరాన్ నెస్సెన్ తెలియజేశాడు.

డాక్టర్ కిసింజర్ క్రిందటివారంలో వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ ఫోర్డుతో సమావేశం జరిపినప్పుడు ఇట్టి నిర్ణయం చేసినట్టు శ్రీ నెస్సెన్ ప్రకటించాడు.

ఇక్కడ తొమ్మిదిరోజులపాటు విశ్రాంతి తీసికొనడానికి వచ్చిన ప్రెసిడెంట్ ఫోర్డు ఇండో-చైనా పరిస్థితి గురించి డాక్టర్ కిసింజర్ మంచి, వాషింగ్టన్‌లోని జాతీయ భద్రతామండలిమంచి సమాచారాన్ని తెలుసుకొంటున్నట్టు శ్రీ నెస్సెన్ చెప్పారు.

ఇండో-చైనా, పశ్చిమ ఆసియా పరిస్థితులపై తాను జరిపిన రాయబారాలు విఫలమై, ప్రపంచ వ్యవహారాలలో అమెరికాకు ప్రతికూలమైన పరిణామాలు సంభవించిన కారణంగా డాక్టర్ కిసింజర్ తన పదవికి రాజీనామా చేసే విషయమై ఆలోచిస్తున్నట్టు ఇటీవల ప్రభుత్వవర్గాలు మాత్రమే కాక వార్తా పత్రికలుకూడా తెలియజేశాయి

తమిళనాడులోని సేలంను ముఖ్యకేంద్రంగా చేసికొని మోసాలు చేయడంలో అరితేరిన ముఠాకు చెందినవారని పోలీసులు తెలియజేసిన అయిదుగురిని కేరళలో పట్టుకొన్నట్టు కొచ్చిన్ వార్త.

తెనాలి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి నిధుల కుంభకోణం

నల్గురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్టు శాసనసభలో మంత్రి శ్రీ బత్తిన ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—నిధులదుర్వినియోగం ఆరోపణలపై తెనాలిలోని గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకికి చెందిన నల్గురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్టు దర్యాప్తు జరుపుతున్న అధికారి నివేదిక కోసం ఎదురుచూస్తున్నట్టు శ్రీ బత్తిన సుబ్బారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

1970-71లో నిధుల కుంభకోణం జరిగిందని ఆయన అన్నారు.

శ్రీ ఓ. కాపు అడిగిన ఒక ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు సమాధానం చెబుతూ కడచిన ఫిఫ్ఫ్ ఎంటకాలంలో గ్రామాలలో అమోనియా, యూరియా ఎరువులు సప్లయి చేయడానికి అవసరమైన రవాణా ఖర్చులు, పెట్టుబడి కింద తమ్ము పరుపులకు 60 రూపాయలు వరూలు చేసుకొనేందుకు జిల్లా కలెక్టర్లకు పాలకులకు అనుమతి ఇచ్చారని అన్నారు.

బెల్లాన్ని పంచదారగా మార్చే సమస్యను కూలంకషంగా పరిశీలించవలసి వుంటుందని శ్రీ బాగారెడ్డి అడిగిన ప్రశ్నకు బదులు చెప్పారు.

చెరకు రవికాలంలో పంచదారమిల్లుల బెల్లాన్ని చెరకుగా మార్చవచ్చునన్న శ్రీకృష్ణ సూచనతో ఆయన ఏకీభవించారు.

కడచిన సంవత్సరం జూన్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన స్పెషల్ ద్వారా ఎయింగ్ చెస్‌కు 1205 మంది హాజరైనారని వారిలో డి.సి.ఎం. ప్రైజులుగా తీసుకొనడానికి పరిశీలించుకున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు మత్స్యకార మంత్రి శ్రీ మునుస్వామి సమాధానం చెబుతూ నిజాంపట్టణం, పడాంపట్టణం, కాకినాడ (రెండుపడకలు) రేవులను 31 కోట్ల 30 లక్షల వ్యయంతో అభివృద్ధి పరచే పథకాలను ఖరారు చేయడానికి త్వరలో ప్రపంచ బ్యాంకి నిపుణుల బృందం రాగలదని, తర్వాత అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయగలదని అన్నారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు శ్రీ ఎమ్ సుబ్బారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ కర్నూలు జిల్లా వరదరాజస్వామి ప్రాజెక్టు సమగ్ర వివరక సిద్ధమైందని, విధులు లభ్యమైతే అయినవ ప్రణాళికలో చేపట్టవచ్చునని అన్నారు.

జనవాక్యం

తెలుగు మహాసభ చిహ్నాలు

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు ప్రాంతాన్ని పరిపాలించిన శాతవాహన, విజయనగర, కాకతీయ సామ్రాజ్య చిహ్నాలలో మహాసభ పతాకాన్ని ఏర్పాటుచేయడం ఎంతేని ముదావహం అట్టి చిహ్నాలు పొక్కొక్క దానిని రాష్ట్ర రాజధాని హైదరాబాదునుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపిణీ చేయబడి వున్న రహదారులు ప్రక్కన ప్రతి 100 కిలోమీటర్లకు లేక 100 మైళ్ళకు ప్రత్యేకంగా ఏర్పరచిన పైలాన్లపై పెయింటింగ్ చేయించితే మూడు ప్రత్యేక ప్రాంతాలు అన్న భావన కంటే రాష్ట్ర రాజధాని, రాష్ట్ర సరిహద్దు అన్న భావన కలిగి ఆంధ్రప్రదేశ్ అంతా ఒకేగడ్డ అన్న భావన కలుగుతుంది. చిహ్నాలక్రమం అయా నామ్రాజ్యాలు వెలసిన కాలం ఆధారంగా తీసుకొనవచ్చును.

మల్లయ్య పెండ్యాల,
ఉన్నతపాఠశాల, ధర్మపురి, కరీంనగర్ జిల్లా.

ప్రథమ చికిత్స

డాక్టరు వచ్చేలోగా ఎమిచేయాలంటే ప్రథమ చికిత్స. అది నేటి విద్యాబోధనలో వివరంగా లేదు. కనీసం పదవ తరగతి సిలబస్‌లోనైనా తప్పనిసరిగా ప్రవేశపెట్టి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ప్రభుత్వం ఇవ్వాలని. పని ప్రజల నిత్యజీవితంలో కొందరికో కొందరికైనా ఇది ఉపయోగపడవచ్చు.

ఇప్పుడలా, లారీలలో ఉద్యోగార్థమై కండక్టరుగా, డ్రైవరుగా లైసెన్సులు కావలెనంటే ప్రథమ చికిత్స వ్యాసమున సర్టిఫికెట్టు లేనిది ఇవ్వడంలేదు. వారు నానా తంటాలుపడి సర్టిఫికెట్టు పొంది ఉద్యోగం సంపాదించిన తర్వాత వాటి అవసరమే లేకుండాపోయింది. ఎందుకంటే కొన్ని ఇస్యులలో ప్రథమ చికిత్స మందులపెట్టెలే వుండవు ఒకవేళ వున్నా మందులు లేవు టించరు, అయొడీన్. దూది కూడా వుండవు

ఒకవేళ ఇన్సులు యజమానులు ప్రథమ చికిత్స మందులు కొనుటలో ఏమైనా అభ్యంతరం వుంటే కండక్టరుకు గాని, డ్రైవరుగాని 'ప్రథమ చికిత్స అలవెన్సు' ఇస్తే ప్రథమ చికిత్స మందులన్నీ కొని పెట్టెలో వుంచుతాడుకదా. వాటిని అవసరమైనప్పుడు ఉపయోగిస్తాడు

విద్యార్థులకు ప్రథమ చికిత్స బోధించడం విషయంలో ఎమ్. ఆర్. టి సి ఇస్యులలో ప్రథమ చికిత్స పెట్టెలలో అన్ని మందులు వుంచే విషయంలో మన ప్రభుత్వంవారు తగిన శ్రద్ధ వహించవలసినదిగా కోరుతున్నాను.

డాక్టరు కె. వి. రావు,
ఉమ్మూరు, కృష్ణాజిల్లా.

వ్యవసాయ, పట్టణ ఆదాయాలకు ఒకే పరిమితి

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

బెంగుళూరు, మార్చి 31— ఆదాయం పన్నుమదింపుకు పట్టణాలలోని ఆదాయం, వ్యవసాయంనుంచి వచ్చే ఆదాయాన్ని కలిపి పరిమితి నిర్ణయించడం సముచితమన్న అభిప్రాయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వ్యక్తంచేశారు.

విన్నర్రాత్రి ప్రెస్‌క్లబ్ సమావేశంలో ఆయన అలా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

వ్యవసాయ ఆదాయం పన్ను విధింపుకు సంవత్సరానికి 36 వేల రూపాయల ఆదాయంపు దాలని, నెలకు 400 రూపాయలకు మించి జీతం తీసుకొనేవారికి ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీపెన్సు రూపంలో వృత్తి పన్ను మహారాష్ట్ర విధించిందని ఒక ఇన్నిలిస్టు పేర్కొనగా శ్రీ సుబ్రహ్మణ్యం ఉమ్మడి పరిమితి సూచన చేశారు.

ఆదాయం పన్ను మదింపుకు వ్యవసాయ ఆదాయాన్ని విన్నింగా ఎరిగించేటి ఎంత పుగాలమైనదని. నేడు వ్యవసాయం వల్ల వచ్చే ఆదాయానికి ఇతర వనరుల వల్ల ఆదాయానికి తేడా లేదని అన్నారు.

"ఆదాయం అంటే ఆదాయమే. అది వ్యవసాయం నుంచి కావచ్చు, పరిశ్రమల నుంచి కావచ్చు" అని స్పష్టంచేశారు

వ్యవసాయంవల్ల వచ్చే ఆదాయాన్ని ఇతర వనరులవల్ల వచ్చే ఆదాయంతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణించినట్టయితే రాష్ట్రప్రభుత్వాలకు ఆదాయంలో వచ్చే వాటా అప్పగించేందుకు సిద్ధంగా వున్నట్లు మంత్రి తెలియజేశారు.

1973-76 రాష్ట్రాల బడ్జెట్టులో వనరుల సమీకరణకు పెద్ద ప్రయత్నాలు జరిగినవని. ప్లానింగ్ కమిషన్ ఊహించిన మొత్తంకంటె అధికంగానే రాష్ట్ర ప్రభుత్వాలు సమకరించుకొనగల్గినవని అన్నారు.

రాష్ట్ర విద్యుత్ బోర్డుల నిర్వహణను పటిష్టం చేయడానికి కేంద్ర సంస్థను పటిష్టం చేయగలమని ఆయన అన్నారు.

మరాట్వాడా వాణిజ్యమండలి సమావేశంలో మాట్లాడుతూ రెండు మూడేళ్ళలోదేశ ఆర్థిక వ్యవస్థలో అసమానతలు రూపుమాపివేయగలవని అన్నారు.

శ్రీ శ్రీ, విశ్వనాథలచే తెలుగు మహాసభల బహిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ప్రభుత్వం తలపెట్టిన ప్రపంచ తెలుగు మహాసభలను బహిష్కరిస్తున్నట్టు ఇరువురు మహాకవులు శ్రీశ్రీ, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

అయితే, ఈ ప్రకటనలు చేయడానికి "నేను నా ప్రకటనలో చెప్పినట్టు నడుచుకోవడం

సాంఘిక పరివర్తనకు ప్రజా విప్లవం ఆవశ్యకత

—కటక్ సభలో జయప్రకాశ్ ఉద్బోధ

కటక్, మార్చి 30— సాంఘిక పరివర్తనకోసం, అవినీతికి వ్యతిరేకంగాను ప్రజలు ఒక విప్లవాన్ని తీసికొనిరావలసిన పరిస్థితి దేశంలో ఏర్పడివున్నదని, ఇది జరగనివిషయంలో దేశానికి ఆత్మహత్యా సదృశ్యమే కాగలదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నే డిక్కడ హెచ్చరించారు.

ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్, అధికారంలో వున్నవారు ప్రజలను మోసం చేశారని అన్నారు.

జె. పి. వ్యతిరేక ప్రదర్శకులపై లాఠీఛార్జి

దేవ్‌కనర్, మార్చి 30— శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌కు నే డిక్కడ ఏర్పాటు చేసిన సత్కార సభను భగ్నం చేయడానికి పోలీసు బలగాన్ని చేదించుకొనివచ్చిన నల్లజెండా ప్రదర్శకులపై పోలీసులు లాఠీ ఛార్జి జరుపగా ఇద్దరు గాయపడ్డారు.

చెదిరిపోవలసిందని జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారిచేసిన విజ్ఞప్తులను ప్రదర్శకులు ఉత్కృష్టపెట్టకపోవడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు.

కాంగ్రెసు, సి. పి. ఐ. కార్యకర్తలతో కూడిన 600 మంది ప్రదర్శకులు జె. పి. వ్యతిరేక నినాదాలు చేస్తూ, శ్రీ జయప్రకాశ్ కారును చుట్టుముట్టారు. దానితో ప్రదర్శకులకు, జె. పి. మద్దతుదారులకు మధ్య తోపులాట ప్రారంభం అయింది. ఈ లోగా కొందరు ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు దువ్వడంతో కొందరు పోలీసులు గాయాలు తగిలాయి.

తాను నెలుకున్న పూర్తి విప్లవానికి అర్థం పూర్తి సాంఘిక మార్పులేకాని, ఇక్కడి, అక్కడి లేదా కేంద్రంలో వున్న ప్రభుత్వాలను మార్చడం కాదని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

తన ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నదని ప్రధాని చేసిన ఆరోపణలను శ్రీ జయప్రకాశ్ త్రోసిపుచ్చారు. దీనికి తన "విప్లవం" ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నదని అన్నారు.

తన ఉద్యమంపై సి. పి. ఐ. చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ, తన ఉద్యమం జయప్రదమైతే, కమ్యూనిస్టుపార్టీకి దేశంలో భవిష్యత్తు వుండదని ఆ పార్టీ భయపడుతున్నదని ఆయన అన్నారు.

1971 ఎన్నికలలో మూడింట రెండు వంతుల మెజారిటీ సంపాదించుకున్న కాంగ్రెసు ప్రభుత్వం తరువాత ప్రజలకు ఏమి చేసింది అయన ప్రశ్నించారు. "పేదలు మరింత పేదవారయ్యారు. నిరుద్యోగం పెరిగిపోయింది. ప్రజలపోట నిస్పృహ తాండవిస్తున్నది"అని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి కొరత నివారణకు కృషి

(1 వ పేజీ తరువాయి)

నిర్మాణం జరగవలసివున్నది. ప్రస్తుతం వున్న కొరత అనతికాలంలో తొలగించడానికి బోర్డు చేస్తున్నకృషికి రాష్ట్రప్రభుత్వం ఎంతగానో సహకరిస్తున్నది. వచ్చే నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌కొరత తీర్చడానికి తీవ్రంగా కృషి జరుగుతున్నది" అన్నారు శ్రీ కాకారావు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా రోస్టరింగ్ స్కీమ్‌ద్వారా ప్రయత్నం చేస్తున్నామన్నారు శ్రీ కాకారావు.

పంపుసెట్లకు సంవత్సర కనీ సరహామీ లేవీయాంనే విజ్ఞప్తిని విరాకరిస్తూ ప్రతి పంపు సెట్టుమీద బోర్డుకు 800 రూపాయలు నష్టంవస్తున్నదనీ, రాష్ట్రంలో ప్రస్తుతం రెండు లక్షల డెబ్బయి అయిదువేల పంపు సెట్లువున్నవనీ, వాటిమీద 15 కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వ్యవసాయాభివృద్ధికి ఎలక్ట్రిసిటి అవసరం కనుక యీ నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించినట్లయితే గ్రామాలకు విద్యుత్ సరఫరా అధికంచేయడానికి వీలౌతుంది. బోర్డు యీ నష్టం భరించే స్థితిలోలేదు అన్నారు శ్రీ కాకారావు.

గ్రామాలలో సిబ్బంది తగినంతగా లేనందున విద్యుత్‌సరఫరాలో ఏర్పడిన అవాంతరాలు తొలగించుటలో జాప్యం ఏర్పడుతున్నదన్న విమర్శకు సమాధానమిస్తూ, "సిబ్బందిని పెంచినందు వలన అదనపు భారం కలుగుతుందనీ, గ్రామాలలో ఒక పుస్తకం వుంచి, ఆ గ్రామంలో హెల్పర్ చేసిన పనుల వివరం, ఎన్ని గంటలకు ఏమిచేసింది ప్రాయడానికి ఏర్పాటుచేయాలని చూస్తున్నాము. బిలుకు వసూలు విషయంలో పోస్టుమాష్టరు, టీచరు, గ్రామాధికారులకు చెల్లింపడానికి ఏర్పాటు చేస్తున్నాము. విద్యుత్ సరఫరాలో ఎదురైన ఇబ్బందులను తొలగించడానికి ప్రజల సహకారంతో కృషికొంది కృషి చేస్తాను. వాకు వుత్తరాలు వ్రాసినా, ఫోను చేసినా వ్యయంగా కలుసుకున్నా ఫిర్యాదులు విచారించి తగిన చర్య తీసుకొనడానికి కృషి చేస్తాను" అని శ్రీ కాకారావు హామీ ఇచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ యుడ్లపాటి వెంకట్రావు (ఎం. ఎల్. ఎ.) ప్రసంగిస్తూ శ్రీ కాకారావు పదవీ స్వీకరణ తర్వాతవున్న వరుసలతో, సిబ్బంది సహకారంతో విద్యుత్ సరఫరా కొరత నివారణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

శ్రీ వెంకట్రావు తన ప్రసంగంలో గ్రామీణ విద్యుత్ పథకాలు లాభదాయకం కానందు కారణంగా పారిశ్రామిక ప్రాంతాలకే ఇవ్వాలనడం న్యాయంకాదనీ, గ్రామీణ ప్రజలు అనేక రకాల పన్నులు చెల్లిస్తూ ఎట్టి సౌకర్యాలకు నోచుకోవడం లేదనీ, తమక గ్రామీణ ప్రాంతాల అవసరాలను తీర్చాలన్నారు.

శ్రీ కె. గౌరీశంకర్ (సూపరింటెండింగ్ ఇంజనీరు) సర్వరాయపేట డివిజన్‌లో ఫ్లక్లరీ స్కీము క్రింద జరుగుచున్న విద్యుద్దీకరణ పథకాలను వివరించి త్వరలో పూర్తికావలన్నారు.

చెక్కికల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. జనరాజు ప్రసంగిస్తూ చీరకలూరిపేటలో 33 కె. వి. సబ్‌స్టేషన్, గుంటూరులో ప్రస్తుతం వున్న 33 కె.వి.కి తోడు అదనంగా మరొక 132 కె. వి. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ, వున్న స్థితిని మెరుగుపరచాలనే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

కేంద్రప్రభుత్వం కార్యదర్శి శ్రీ పుల్లెల దశరథరామయ్య, పంపుసెట్లు, ఫ్యూజ్ ఇరిగేషన్ పథకాల మంజూరుకు ఋణాలు యివ్వమని రైతులను కోరడం సబబు కాదనీ, బోర్డువారు ఇతర విధాలుగా ఋణం పొంది రైతులకు సహాయపడాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల అధారంగా నిర్మించిన పరిశ్రమలకు విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని కోరారు.

తరువాత మాజీ శాసనసభ సభ్యులు శ్రీ కందిమళ్ళ బుచ్చయ్య, శ్రీ మన్నె చిన నాగయ్య, జి. పార్థసారథి, శ్రీ మేదూరి శివరామయ్య (సర్వర్ చ.జగ్గయ్యపేట) విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అవకతవకలను వివరించి కనీసం రోజుకి 16 గంటలు అయినా సరఫరా చేయాలని కోరారు.

శ్రీ తాళ్లూరి రావుకు అమీన్ సాహెబ్ పాలెం గ్రామస్థులు, పాలెంద్ల సమితి సభ్యులు, యితర పెద్దలు మనమైన స్వాగతమిచ్చారు. గ్రామస్థులు శ్రీ కాకారావును, శాసనసభ్యులు శ్రీ యుడ్లపాటి వెంకటరావును అలంకరించిన బండిపై ఆకులను చేసి, డ్యాండు వాయిద్యములతో పూరేగింపుగా బహిరంగ సభాస్థలికి తీసుకొని వచ్చారు.

అమీన్‌సాహెబ్‌పాలెం విద్యుత్ సరఫరాకు శ్రీ కాకారావు స్విచ్ అన్ చేశారు. కొత్తపాలెం విద్యుత్ సరఫరాకు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. గౌరీశంకర్ స్విచ్ అన్ చేశారు.

ఈ పథకం సక్రమంగా పూర్తి కావడానికి కోడ్పడిన ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీరు శ్రీ పి. ఎస్. వర్మప్రసాదరావు, అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ నరసారావు, శ్రీ ఎస్. వి. నారాయణలను పక్కలు అభినందించారు. శ్రీ నాగోతు రాయన్న అభినందనలతో సభ ముగిసింది.

హైదరాబాదువద్ద చందూలాల్ బరాదారి వద్ద కార్మికుల గృహనిర్మాణ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ బసిరెడ్డిని కూడా ఫొటోలో చూడవచ్చు.

స్వేచ్ఛగా అభిప్రాయం తెలిపేందుకు రక్షణ

అసెంబ్లీ స్పీకర్‌కు సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30— శ్రీ పాగా పుల్లారెడ్డిపై కేసు ఉపసంహరణకు సంబంధించిన అంశంపై నిన్న శాసనసభలో వాడోవాదాల దరిమిలా ఒక సభ్యుడు, ఇరవైమంది తమకు అడ్డుతగులకుండా రక్షణ కల్పించాలని కోరగా, సభ్యులు అందరు తమకు సహాయపడితే తాము సభ్యులకు సహాయపడగలమని స్పీకర్ శ్రీ దశరథ రామిరెడ్డి అన్నారు.

ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన శ్రీ జయపాల్ రెడ్డి (కాం) తమ అభిప్రాయం తెలిపేందుకు సభాపతి అనుమతిందగా, వెనువెంటనే తమ తమ స్థానాలలో శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి, శ్రీ సోమశేఖర్ (కాం) లేచి నిలుచున్నారు. వారేదో మాట్లాడే ప్రయత్నం చేస్తుండగా, మంత్రి శ్రీ పుదుశోత్తమరెడ్డి కూడా తమ స్థానంలో లేచి నిలుచున్నారు.

ప్రశ్నకు సమాధానం చెబుతున్న మంత్రి, లేక ముఖ్యమంత్రి మాట్లాడివలసి వుండగా, శ్రీ పుదుశోత్తమరెడ్డి ఎలా లేచారని శ్రీ జయపాల్ రెడ్డి ప్రశ్నించారు.

"శ్రీ పుదుశోత్తమరెడ్డి శాసనసభ సభ్యుడు కూడా కాదు. కేవలం స్టేట్ హోదా మంత్రి) ఆయనకు ఇక్కడ మాట్లాడే హక్కులేదు" అని శ్రీ జయపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

అదేకథలో శ్రీ పుదుశోత్తమరెడ్డి తమ స్థానాన్ని ఆక్రమించగా, గోవర్ధన్ రెడ్డి, శ్రీ వీరప్ప తమ స్థానాలలో అలాగే నిలుచున్నారు. తమ మాట్లాడేందుకు ఎవరూ అడ్డు తగులకుండా తమకు రక్షణ కల్పించాలని శ్రీ జయపాల్ రెడ్డి కోరడం జరిగింది.

("ఆంధ్రజ్యోతి"లో ఈ ప్రచురణ జరిగిన వార్తలో శ్రీ జయపాల్ రెడ్డిని "అడ్డగించి బలవంతాన కూర్చోబెట్టారు" అనే వాక్యం సరికాదు.)

వ్యవసాయ అవసరాలకు విద్యుత్ సప్లైలో లోపాలు

—అసెంబ్లీలో అన్ని పక్షాల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— వ్యవసాయ అవసరాలకు తగినంత విద్యుత్ లభించడం లేదని, అవకతవకగా సప్లయి చేస్తున్నట్టు నేడు శాసనసభలో అన్ని పక్షాల సభ్యులు ఆరోపించారు.

సభలో మంత్రి ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా జరుగుతున్నదని సభ్యులు విమర్శించారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ రాజారాం సమాధానం చెబుతూ క్రమ పద్ధతిలో విద్యుత్ సప్లయి అన్నది లేదని పుడియ పుడియకు మార్పు వలసివస్తున్నదని అంగీకరించారు.

ఇటీవల కొన్ని రోజులుగా పరిస్థితి మెరుగైందనీ, సప్లయి స్థాయి పెరిగిందనీ అన్నారు. అయితే సభ్యులు గుచ్చిగుచ్చి అడుగగా ఎంత మేరకు సప్లయి పెరిగిందో చెప్పలేకపోయారు.

చిత్తూరు జిల్లాలో 55 వేల పంపు సెట్లు కలవనీ, అయితే రైతులు కనీస గ్యారంటీ చెల్లించలేకపోయినందువల్ల 1500 సెట్లకు కనెక్షన్లు తీసివేశారని శ్రీ అమరనాథ్ రెడ్డి ఫిర్యాదుచేశారు.

1974 వ సంవత్సరానికి చెలించవలసిన కనీస గ్యారంటీలను రద్దుచేసినట్టుగా పరిగణించాలని ఉత్తర్వులను జారీచేసినట్టు మంత్రి ప్రకటించారు.

తొలుత మంత్రి ప్రధాన ప్రశ్నకు సమాధాన మిస్తూ కడచిన సంవత్సరం అక్టోబరు, నవంబరు, డిశంబరు నెలలలో వ్యవసాయ అవసరాలకు గిరాకీ పెరిగిందని మంత్రి అన్నారు.

నేటి కాలంలో విద్యుత్ కోతను తొలగించే అవకాశాలు లేవని మంత్రి శ్రీ రాజారామ్ స్పష్టం చేశారు.

శ్రీ కుందుర్తికి హైదరాబాద్‌లో ఘన సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — నవనవకవితా పితామహుడుగా వినుతికెక్కిన మహాకవి కుందుర్తికి ఒన్న సాయంత్రం ఇక్కడ ఘనసన్మానం జరిగింది.

ఈసందర్భంగా పలువురువక్తలు ప్రసంగిస్తూ, "మార్క్సిస్టు-హ్యూమనిస్టు" కవిగా నవన కవితా ప్రక్రియలో అగ్రగామిగా, చారిత్రక దృష్టిగల కవిగా, పీఠికను బహిష్కరించిన కవిగా, ఆంధ్ర సారస్వత చరిత్రను ఒక పుటపు తిప్పిన కవిగా శ్రీ కుందుర్తిని అభివర్ణించారు.

ఈ సన్మానాన్ని పురస్కరించుకొని ఆంధ్ర సారస్వత పరిషత్‌లో "కుందుర్తి సన్మాన సంపుటం" ప్రచురించిన 950 పుటలకు విస్తరించిన "కుందుర్తి కృతులు" అన్న గ్రంథాన్ని న్యాయమూర్తి శ్రీ ఓ. చిన్నపరెడ్డి ఆవిష్కరించారు.

పాఠకులం అయ్యామైతే, వర్తమాన కవనమని గానం చేసిన కుందుర్తి జరుగుతున్న ప్రపంచమును, నడుస్తున్న చరిత్రను ఆవేశంతో ఆవిష్కరించారన్నారు. శ్రీ చిన్నపరెడ్డి తన ప్రసంగంలో.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీదేవులపల్లి రామానుజరావు మాట్లాడుతూ, చందోబంధోనుగుణను తెలుపుకొని, తన ప్రత్యేకతను ఒడుపుకున్న కవి కుందుర్తి అని అన్నారు.

పురోముద్రించిన "నయాగరా" అనే కుందుర్తి కావ్యాన్ని ప్రధాన కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. నవన కవిత కుందుర్తితో పుట్టలేదు. అయితే కుందుర్తితో గజ్జెకట్టిందని డాక్టర్ రెడ్డి అన్నారు.

కుందుర్తి సన్మాన పంచికను డాక్టర్ అరిపిరాల విశ్వం ఆవిష్కరించారు.

అంతకుముందు డాక్టర్ నాయని కృష్ణకుమారి సన్మాన సంపుటి పేటికను సమర్పించారు.

ఎలుగు సాహిత్య, సాంస్కృతిక సంస్థల తరఫున అధిమానులు పూలమాలలతో శ్రీ కుందుర్తిని సత్కరించారు.

శ్రీ అల్లంరాజు వెంకటరావు సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీయుతులు జె. దాసురెడ్డి, ఎ. కె. రావు, సి. వి. ఎస్. ధన్ ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ వి. మధుసూదనరావు స్వాగతం పలికారు.

సన్మానానికి శ్రీ కుందుర్తి ఉదితతిన సమాధానం చెబుతూ సాహితీ మిత్రులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. "కృతజ్ఞులు" అన్న శీర్షికతో వ్రాసిన గేయాన్ని చదివి వినిపించారు.

గుజరాత్‌లో తిరిగి ఆందోళన ప్రారంభం

ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ

అహ్మదాబాద్, మార్చి 30— గుజరాత్ పాత కాంగ్రెసు గరు సోమవారంనాడు ప్రారంభించిన ఆందోళన సందర్భంగా నేడు రాజభవన్ సమీపంలో 150 మంది పికెటర్లను అరెస్టుచేశారు.

ఇంతవరకు మూడు పర్యాయాలు ప్రదర్శనలు జరిపినందుకు అరెస్టుచేసిన వారి మొత్తం సంఖ్య 411.

రాజభవన్‌పై ఎగురవేయడానికి వీలు లేదన్న "జనతా పతాకాన్ని" తీసుకెళ్ళారు రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు ఆందోళన చేస్తున్నారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం సవరణ బిల్లు

అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కొన్ని అంశాలను సవరించడానికి వీలుగా ప్రతిపాదించిన బిల్లును నేటి సాయంత్రం అసెంబ్లీ ఆమోదించింది.

మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పల్లా సుబ్బారాయుడు ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

ప్రస్తుతంవున్న కార్పొరేషన్ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం కార్పొరేషన్ ప్రతి వార్డులోనూ ఓటింగ్‌అర్హత కలిగిన ఓటర్ల జాబితాను సిద్ధంచేయవలసి వుంది. అభ్యంతరాలను ఖరారుచేసిన విమ్మటే ఈ జాబితాను ఖరారు చేయవలసి వుంది.

ప్రతి సంవత్సరం ఈపని చేపట్టడం కార్పొరేషన్‌కు చాలా ఇబ్బంది అని ప్రభుత్వం భావించింది. లెజిస్లేటివ్ అసెంబ్లీ ఓటర్ల జాబితాలే కార్పొరేషన్ కొచ్చిన్ల ఎన్నికల నిర్వహణకు సరిపోగలవని భావించి, ఈ సవరణ చేసింది.

మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పదవీకాలాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ వరకు పొడిగిస్తూ బిల్లులో ఒక సవరణను కూడా పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం ఆగస్టు 31 లో ముగియవలసి వుంది.

విజయవాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ పదవీకాలాన్ని జులై 31 నుంచి సెప్టెంబర్ అఖరువరకు పొడిగిస్తూ మరొక బిల్లును కూడా సభ ఆమోదించింది.

"గుర్రం పందాలను వెంటనే నిషేధించే యోచన లేదు"

శాసనసభలో ఆర్థిక మంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు నేడు ఎంత పట్టుపట్టినా కూడా రాత్రింలో గుర్రం పందాలను నిషేధించగలమన్న స్పష్టమైన హామీని ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి ఇవ్వలేదు.

ఈ విషయంలో ఎలాంటి నిర్ణయమైనా గైకొనడానికిముందు శాసనసభ అభిప్రాయాలు, బయట అభిప్రాయాలు తెలుసుకొనగలమని అన్నారు.

గుర్రపు పందాలను నిషేధించవలసిన కమ్యూనిస్టు, ఆర్. పి. ఐ. మరి కొందరు ప్రతిపక్ష సభ్యులు కోరగా గుర్రం పందాలు వుండాలని పీపుల్స్ సభ్యులు వాదించారు.

గుర్రపుపందాలను నిషేధించే సమస్యపై భిన్నమైన అభిప్రాయాలు ద్యోతకమవుతున్నాయని, ఏ నిర్ణయమైనా తీసుకొనడానికి ముందు ప్రభుత్వం అన్ని అంశాలు పరిశీలించగలదని ఆర్థిక మంత్రి అన్నారు.

1961-67 లో గుర్రం పందాల కింద వసూలైన 28 లక్షల 14 వేల 870 రూపాయల మొత్తం పన్నులు చెల్లించే వరకు పై ఋణంగా ఇవ్వడానికి హైదరాబాద్ రేస్ క్లబ్‌కు అనుమతి ఇచ్చినట్టు, అయితే 1961 వరకు రేస్‌క్లబ్ ఒక్క పాయిదా కూడా చెల్లించలేదని అన్నారు.

వ్యవహారాన్ని ప్రభుత్వం పరిశీలించి తరువాత 1968 నుంచి సంవత్సరానికి ఎకమొత్తం వడ్డీపై ఏడు సమాన వాయిదాలలో చెల్లించి తీరాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఇంతవరకు 19 లక్షల 70 వేల 409 రూపాయల అసలు (ఏడు వాయిదాలు) 12 లక్షల 43 వేల 943 రూపాయల వడ్డీ చెల్లించింది. ఇంకా 8 లక్షల 44 వేల 461 రూపాయలు కట్టవలసి వుందని అయన అన్నారు.

పన్నుల రూపంలో వసూలైన మొత్తాన్ని ఋణంగా వగిణించేందుకు అనుమతించడం తప్పన్న సభ్యుల అభిప్రాయంతో అయన ఏకీభవించారు.

విజయవాడ సుందరమ్మ హైస్కూల్ విద్యార్థిని

ముఖ్యమంత్రి అసెంబ్లీలో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— విద్యుత్ బోర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ గణపతిరావుపైన గల ఆరోపణలపై విజిలెన్స్‌సెల్ దర్యాప్తు చేస్తున్నదనీ, ప్రాథమిక దర్యాప్తులో ఆయన దోషి అని వెల్లడైతే అవినీతి నిరోధకశాఖకు కేసు అప్పగించగలమని మంత్రి శ్రీ రాజారామ్ నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ పి. రవీంద్రరెడ్డి, జి. సోమశేఖర్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అలా అన్నారు.

విజయవాడ సుందరమ్మ హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న కుమారి హరిణాక్షి విషయంలో క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు.

కుమారి హరిణాక్షి ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి కన్పించడంలేదు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి అడిగిన ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి అలా అన్నారు.

వ్యక్తిగత వచ్చిన దారికలను అనుసరించి బలవంతంగా బొందాయి తదితర నగలాలను తరలించుకున్నారని. అక్కడవారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దింపుతున్నారని, ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నవని శ్రీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

ఇలాంటి కేసులను దర్యాప్తు చేయడానికి పోలీసు శాఖలో స్పెషల్ బ్రాంచిని నెలకొల్పాలని అయన సూచించారు.

మూడు లక్షలకు బ్యాంకుని మోసగించిన నిందితుని అరెస్టు

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— హైదరాబాద్‌లోని నాంపల్లి, షుషాబాద్‌లోని దేనా బ్యాంకి శాఖలో మూడు లక్షల రూపాయలు మోసంచేసి, చేజిక్కించుకున్న ఎ. వి. ఎం. విజయకుమార్ అనే వ్యక్తిని నగర పోలీసు నేర విభాగంవారు గురువారం అరెస్టు చేశారు.

తమిళనాడులో చదివిన కె. కన్నన్, కె. కృష్ణన్ సహకారంతో విజయకుమార్ ఈ మోసం చేసినట్లు తెలుస్తున్నది.

దేనా బ్యాంకివారు వర్తకుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన "వెస్టర్న్ బిల్స్ పర్చేజ్ స్కీమ్" అనుసరించి ఎలక్ట్రికల్ వస్తువుల పేరుతో ఉత్తర ముక్కలు పార్సెల్ చేసి, ఈ మోసం చేసినట్టు పోలీసు అధికారులు తెలియచేశారు.

నేర విభాగం గూఢచారి శాఖ సూపరింటెండెంట్ శ్రీ పి. జాన్ మోహన్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. జ్యుబ్‌రాజ్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దుందరీరావు దర్యాప్తు చేసి నిందితుని అరెస్టు చేశారు. నిన్న న్యూఢిల్లీ వార్త.

మంత్రుల, శాసనసభ్యుల ఆస్తులపైదర్యాప్తుకు కమిషన్

నియమించనున్నట్లు కాశ్మీర్ ముఖ్యమంత్రి వెల్లడి: దొంగచాటుగా పాకేదుండగులు రాకుండా చర్యలు

శ్రీనగర్, మార్చి 30— పాకిస్తానీయులు దొంగచాటుగా కాశ్మీర్‌లో ప్రవేశించకుండా సర్వదా అప్రమత్తతతో వుండాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు హెచ్చరించారు.

పూంచ్ రంగంలో పాకిస్తానీయులు దొంగచాటుగా చొరబడినట్లు పత్రికా వార్తలపై పత్రికా గోష్ఠిలో కాశ్మీర్ ముఖ్యమంత్రిని ప్రశ్నించగా, అలా పెద్ద ఎత్తున జరిగినది కాదని దాని చిన్నదని అయన అన్నారు.

అయితే, తమ ప్రభుత్వం ఏమరుపాటులో వుండజాలదని అన్నారు.

శ్రీనగర్, రావల్పిండి రోడ్డును త్వరలో రాకపోకలకు తెరవగలరా అని ప్రశ్నించగా, ఇండియా, పాకిస్తాన్‌లు మిత్రదేశాలు అయి వున్నప్పుడు మాత్రమే ఆ రోడ్డును రాకపోకలకు తెరవడం జరుగుతుందని అన్నారు.

శాసనసభ్యులు, మంత్రుల ఆస్తుల విషయంలో కూడా దర్యాప్తు జరుపుతారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి పైవిధంగా తెలిపారు.

తాము గైకొంటున్న చర్య సంస్కరణల దృష్టితో మాత్రమే జరిగిందనీ, అంతేగాని కక్షితో గైకొనే చర్య కాదనీ, తరతరాలుగా అందరం ఆస్తిపాస్తుల వివరాలను వెల్లడించవలసివుందనీ అన్నారు.

ఆస్తులకు సంబంధించిన విద్వేషాలను సమూలంగా సమాధి చేయడం జరిగిందనీ, వ్యక్తులపై ఏవో సాధించే ప్రయత్నం వుండజాలదనీ స్పష్టపరిచారు. అవినీతి అన్ని రంగాలకు వ్యాపించిందనీ. ఇక్కడ పరిపాలనా యంత్రాన్ని క్షాళనచేస్తే అది మొత్తం దేశాన్ని ఉత్తేజపరచే విధంగా వుండగలదనీ అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన పియ మావళికి లోబడుతూ రూపొందించడం గురించి పరిశీలించవలసిందిగా తాను అభిలషించానని అన్నారు.

ఇందుకు తోడ్పడడానికి ముందుకు వచ్చినవారిలో డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఒకరని అన్నారు.

దాదాపు 15 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడిని కొత్తగా పేకరించడానికి దేశంలో వి 28 కంపెనీలకు అనుమతి ఇచ్చినట్టు న్యూఢిల్లీ వార్త.

ప్రయోజనకరంగా వున్న ఇండో-బంగ్లా చర్చలు

శ్రీ వై. బి. చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30— సముద్ర జలాల్ యిపు పరిహద్దుల గుర్తింపు, గంగా జలాల పంపిణీ విషయంలో భారత, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు నేడిక్కడి ప్రారంభించిన చర్చలు ప్రయోజనకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

విదేశాంగ మంత్రులు చర్చల మొదటి రోజు నేడు రెండు వ్యాయాలు సమావేశమై మొత్తం మూడున్నర గంటలపాటు చర్చలు జరిపారు.

నేటి సాయంత్రం రెండవ పర్యాయం జరిగిన చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ సమస్యలను తాము అవగాహన చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నామని, చర్చలు చాలా ప్రయోజనకరంగా వున్నాయని చెప్పారు.

శ్రీ చవాన్ అభిప్రాయాలను బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ కమాల్ హుస్సేన్ సమర్థిస్తూ తాము ఇంకా చర్చలనుపట్టు వున్నామని చెప్పారు.

హుస్సేన్ గౌరవార్థం చవాన్ విందు

వరస్సా అవగాహన, స్నేహశీలం రీత్యా వరస్కారం కాకాలకి ఇమ్మడి సమస్య అంటూ తమ రెండు దేశాలమధ్య ఏమి లేవని ఇండియా బంగ్లాదేశ్‌ల విదేశాంగ మంత్రులు నేడు పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ కమాల్ హుస్సేన్ గౌరవార్థం శ్రీ కె. వి. చవాన్ ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ వారు ఆ విధంగా పేర్కొన్నారు.

మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుని సస్పెన్షన్

బొంబాయి, మార్చి 31— మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ ఎల్. కె. దుధాణీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారించి ప్రాథమిక విచారణ పూర్తికాగానే ఆయనను సస్పెండు చేసినట్టు నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ప్రకటించారు.

కంబోడియా ప్రెసిడెంట్ ప్రవాసానికి సన్నాహాలు

నాంఫెన్, మార్చి 30— ఏప్రిల్ ఒకటవ తేదీన కంబోడియా ప్రెసిడెంట్ మార్షల్ లొన్‌నోల్ దేశం విడిచి వెళ్ళిపోతారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అయనతోపాటు అయనకు సన్నిహితంగా వుండే 26 మంది పౌర, సైన్యాధికారులు కూడా దేశం విడిచిపోతారు.

మార్షల్ లొన్‌నోల్ దేశం విడిచి వెళ్ళిపోవడానికి ముందుగా ఎట్టి ప్రకటన చేయరాదని కంబోడియా మంత్రివర్గంలో ప్రముఖ సభ్యుడైన పాన్ సోథే అన్నారు.

లొన్‌నోల్ వెళ్ళిపోయిన తర

రాయలసీమ జిల్లాలలో మశూచివ్యాధివ్యాప్తిపై సర్వే

కడప, మార్చి 31 — డాక్టర్ కె. ఎస్. ప్రకాశరావు నాయకత్వాన ఏప్రిల్ ఏడవ తేదీనుంచి రాయలసీమ నాలుగు జిల్లాలు, నెల్లూరు జిల్లాలోను మశూచి వ్యాధిని కనుగొనే కార్యక్రమం అమలుజరగనున్నది.

గ్రామీణ ప్రాంతాలలో ఈసర్వే కార్యక్రమం వచ్చేనెల ఏడవ తేదీనుంచి 11 వ తేదీవరకు, పట్టణ ప్రాంతాలలో 21 నుంచి 30 వ తేదీవరకు జరుగుతుంది. జిల్లాలలోని హెల్త్ వర్కర్లు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొనవున్నట్టు కడప జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

నెహ్రూ యువక కేంద్రం నాటిక పోటీలు

ఇక్కడి నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యాన గ్రామీణ యువక ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో కడప, ప్రొద్దుటూరు, రాజంపేటలలో నాటిక,ఏకపాత్రాభినయం పోటీలు జరుగుతాయి. పై పోటీలలో పాల్గొనడానికి ఉత్సాహవంతే యూత్ క్లబ్బులు గ్రామీణ యువతీ యువకులు పై మూడు ప్రాంతాలలోని అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను సంప్రతించవచ్చు.

సి. పి. ఐ. రాయలసీమ జిల్లా విభాగాల సమావేశం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీకి సంబంధించిన నాలుగు రాయలసీమ జిల్లాల విభాగాల కార్యవర్గ సభ్యుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

దిగువమున్నేరు ప్రాజెక్టు సత్వర నిర్మాణం

హుజూరాబాద్‌లో మంత్రి శ్రీ వెంకటరామరెడ్డి హామీ

హుజూరాబాద్, మార్చి 31— రాష్ట్ర ప్రభుత్వం పన్నకాడు రైతులు, బలహీన వర్గాల అభ్యున్నతికి వివిధ కార్యక్రమాలు ప్రారంభించింది. అందుకు కోటి 50 లక్షల రూపాయలు వ్యయం చేయనున్నది. కరీంనగరం జిల్లాను ఎన్నుక చేసింది రాష్ట్ర ఎకనంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంకటరామరెడ్డి ప్రకటించారు.

ఇటీవల ఇక్కడ మూడు రోజులపాటు జరిగిన ఉచిత నేత్రశిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నారు.

మంత్రి శ్రీ వెంకటరామరెడ్డి ప్రసంగిస్తూ వరంగల్లు, హుజూరాబాద్ పట్టణాలకు మంచినీటి కొరతను తీర్చగల దిగువ మున్నేరు ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి కృషిచేయగలమని హామీ ఇచ్చారు.

హుజూరాబాద్‌లో త్వరలో పాలిపేకరణ, పంపిణీ కేంద్రాలను నెలకొల్పగలమని వివరించారు

నేత్ర వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ప్రారంభించింది. కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టాన్‌డన్ అధ్యక్షత వహించారు.

అనంతరం మంత్రి 140 మందికి కళ్ళజోళ్ళు పంచిపెట్టారు.

తొలుత శ్రీ వి. జగన్నాథరావు స్వాగతం చెప్పారు.

మున్నేరు ప్రాజక్టు కమిటీ

దిగువ మున్నేరు ప్రాజెక్టు కార్యాచరణ సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమైంది.

కమిటీకి శ్రీయుతులు వి. జగన్నాథరెడ్డి, కె. శాయిరెడ్డి, వి. రాజేశ్వరరావు, ఎమ్. చెన్నకేశవరెడ్డి సభ్యులుగా వున్నారు.

హుజూరాబాద్, వరంగల్లు పట్టణాలకు మంచినీటి కొరతను నివారించేందుకై త్వరగా మున్నేరు ప్రాజెక్టును పూర్తిచేయాలని. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని. ఈ లక్ష్యసాధించడానికి ఏప్రిల్ రెండవ వారంలో విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానించింది.



బాపట్లలో మునిసిపల్ కమిషనర్ శ్రీ వి కృష్ణస్వామి ఏర్పాటు చేసినసభలో ప్రసంగిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు

సాంఘిక విప్లవ సాధనలో రచయితల కర్తవ్యం

—శ్రీ ఆవుల సాంబశివరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మార్చి 31— సమాజంలో చైతన్యాన్ని, మార్పులను తేగలిగినవాడు రచయిత మాత్రమేనని, చరిత్ర సృష్టికర్త కూడా అతడేనని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ఇటీవల ఇక్కడ తెలుగు రచయితల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

రాజకీయ పార్టీలు తేగలిగే మార్పు తాత్కాలికమైనదేనని, రచయిత అలా కాక, ప్రజల హృదయ పరివర్తనకు, శక్తిమంతమైన సాంఘిక విప్లవ సాధనకు కారకుడు అవుతాడని ఆయన ఉద్ఘాటించారు.

సాహిత్య సభలకు, వ్యాసంగానికి సముచిత ప్రాధాన్యం లభించకపోవడం పట్ల ఆయన విచారం ప్రకటించారు. తెలుగు సాహిత్యంలో హాస్యరచనలు కొరవడుతున్నాయని ఈ విభాగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి జరగాలని శ్రీ సాంబశివరావు సూచించారు.

పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో ప్రసిద్ధ నాటక రచయిత శ్రీ మోదుకూరి జాన్సన్ తెలుగు నాటకాలు, ప్రసిద్ధ వండితుడు రచయిత శ్రీ తిరుమల రామచంద్ర వ్యాస రచనపైన ప్రసంగించారు.

భోయి భీమన్న అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు సమ్మేళనాన్ని ప్రారంభించారు. డాక్టర్ అరిపిరాల విశ్వం, జె. దావుద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. గడియారం రామకృష్ణశర్మ, ఉత్పల సత్యనారాయణాచార్యులు, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి పోతుకూచి సాంబశివరావు కవితలు గానంచేశారు.

కర్నూలు పట్టణంలో ఎన్నడూ లేని ఇటువంటి కవి సమ్మేళనం ప్రజలను, ముఖ్యంగా స్త్రీలను విశేషంగా ఆకర్షించింది. కవుల కవితా గానాన్ని శ్రోతలు భక్తితో, శ్రద్ధతో ఆలకించారు.

న్యాయవాదులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ఇటీవల ఇక్కడ ఎర్పడిన న్యాయవాదుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రకాశీకరణలో సమస్యలలో న్యాయవాదులు శ్రద్ధవహించి వాటి పరిష్కారానికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదులకు లభించే ఫీజు రివిజన్ విషయం సానుభూతితో పరిశీలన జరుగుతున్నట్టు ఆయన చెప్పారు

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె వెంకటరమణ స్వాగతోపన్యాసం సమర్పించారు. కర్నూలు జిల్లా ప్లీడరు గుమాస్తాల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. సత్యనారాయణ కృతజ్ఞతా సమర్పించారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ పి. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు

రచయితలకు మంత్రి శ్రీ మండలి ఉద్బోధ

కర్నూలు, మార్చి 31— ప్రజాభిప్రాయాన్ని మంచి మార్గంవైపు మలచగల శక్తి రచయిత ఒక్కడికే వున్నదని, సమాజంలో మార్పులు దౌర్జన్యంద్వారా రావాలని కోరేవారికి, అందుకు విరుద్ధమైన విధానాలు కలవారికి మధ్య రచయిత వారధిగా వ్యవహరించి, సమాజానికి క్షేమకరమైన మార్గాన్ని సూచించాలని విద్యా మంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావు ఇటీవల సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఆధ్వర్యాన జరిగిన తెలుగు రచయితల సమావేశంలో శ్రీ కృష్ణారావు వీడ్కోలు ఉపన్యాసం ఇస్తూ, రాస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల లక్ష్యాలను వివరించారు.

ప్రపంచంలోని తెలుగువారందరూ సమిష్టిగా కావడం, వారి మధ్య వివిధ మార్గాల ద్వారా సంబంధాలు కొనసాగడానికి ఈ మహాసభలు ఉద్దేశించబడినాయని ఆయన చెప్పారు

ప్రసిద్ధకవి దాశరథి సమావేశానికి అధ్యక్షత వహించారు

అంతకుముందు శ్రీ భీమేశ్వరరెడ్డిస్వాగతం పలికారు. సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు రచయితలను పరిచయం చేశారు.

దొంగ నోటు మార్పిడికి యత్నం

చోడవరంలో ఒకని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చోడవరం, మార్చి 31— దొంగ వంద రూపాయల నోటును మార్చటానికి ప్రయత్నించిన ఒకవ్యక్తిని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ ఇటీవల అరెస్టు చేశారు. ఆ నోటు మార్చటానికి స్థానిక పేటబ్యాంకికి తీసుకురాగా, క్యాషియర్ ఆ నోటును అనుమానించి పోలీసులకు కబురుచేశారు.

ఆ నోటుపై ఎఎ/ 1-872775 నంబరు వుంది. కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోటరీక్లబ్ కార్యవర్గం

స్థానిక రోటరీక్లబ్ సభ్యులు యిటీవల సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు : శ్రీ పూసర్ల గౌరీశంకరరావు, ఉపాధ్యక్షులు : శ్రీ ప్రసాదరాజు; కార్యదర్శి : వి జి. ఎన్. కె. గుప్త; సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎల్. ఎస్. శర్మ; కోశాధికారి : ఎన్. ఎస్. ఎస్. మూర్తి.

13 వేల విలువగల ఆహారధాన్యాల పట్టివేత

నంద్యాలలో ఇద్దరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, మార్చి 31— స్థానిక ఒకటవ పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎస్. భాస్కరిన్ తన సిబ్బందితో ఇటీవల ఒక గిడ్డంగిపై దాడిచేసి అక్రమంగా విల్వ చేసిన 420 బస్తాల బొరుగులు 15 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 13 వేల రూపాయలు వుంటుంది.

ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేశారు.

శ్రీపై అత్యాచారం : అయిదుగురి అరెస్టు

కర్నూలు, మార్చి 31— ఈ నెల 18 వ తేదీన లింగాయత్ నాగరత్నమ్మ అనే ఆమెపై అత్యాచారం జరిగిందనే ఆరోపణపై విజామొహిద్దీన్ మరి నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ శ్రీరాములు వారికి బెయిలు ఇవ్వ నిరాకరించారు

బాపట్లలో నీటి కుళాయిలు

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి హామీ

బాపట్ల, మార్చి 31— ఇటీవల ఇక్కడ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ దల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ మునిసిపాలిటీకి చెల్లింపవలసిన పన్నులను దాచి పెట్టకుండా సకాలంలో చెల్లింపవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దానివల్ల పురపాలక సంఘం కనీ విధులను సమర్థంగా నిర్వహించడానికి వీలు కలుగుతుందని అన్నారు.

మంచినీళ్ళ కుళాయిల ఏర్పాటుకై మునిసిపాలిటికి నిధులు యివ్వవలసిందని ప్రజలను ముఖ్యంగా ఇళ్ళ యజమానులను కోరారు.

నీళ్ళ కుళాయిల కోసం నిధులను త్వరలో చెల్లింపడం జరిగితే వచ్చే డిసెంబరు ఆఖరుకు పంపుల ద్వారా నీరు సప్లయి చేయడం జరుగుతుందని మంత్రి శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. తొలుత మంత్రి పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీరు మునిసిపల్ స్పెషలాఫీసర్ సభ్యులతో కలసి నిర్మాణ దశలో వున్న వాటరు వర్క్సును తనిఖీ చేశారు.

తరువాత ఆయన వారితో ఈ మంచినీటి సరఫరా పథకం గురించి చర్చలు జరిపారు. అనంతరం మునిసిపల్ కౌన్సిల్ హాల్‌కు ప్రారంభోత్సవంచేసి మునిసిపల్ హైస్కూలు భవనం అదనపు గదులకు శంకుస్థాపన చేశారు.

మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ వి. కృష్ణమూర్తి మంత్రి శ్రీ దల్లా సుబ్బారాయుడుకు బాపట్ల మునిసిపాలిటీ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు గురించి వివరిస్తూ మునిసిపాలిటీ అభివృద్ధి పథకాలు చేపట్టడానికి వీలుగా దానికి సాధారణ నిధులు సమకూర్చవలసిందని విజ్ఞప్తిచేశారు.

మునిసిపల్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కె. పరశురామయ్య సంస్థ చరిత్ర గురించి మంత్రికి సంక్షిప్తంగా వివరించారు. తరువాత ఆయన వందనసమర్పణ చేశారు.

బాపట్లకు శ్రీ లక్ష్మణదాసు రాక

మంత్రి శ్రీ లక్కరాజు లక్ష్మణదాసు మొన్న ఇక్కడికి రాగానే ఆయనకు స్థానిక మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి. కృష్ణస్వామి ఘనస్వాగతం ఇచ్చారు.

తరువాత మునిసిపల్ ఆవరణలో ఏర్పాటైన సభలో ఆయనకు సన్మానం జరిగింది. సభకు రాష్ట్ర స్వాతంత్ర్యయోధుల సంఘం కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు అధ్యక్షత వహించారు.

సభలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థలు, మునిసిపాలిటీలు స్థానిక సంస్థలు అని. వాటి విధులు అన్ని ఒకే విధంగా వుంటాయని అన్నారు. మునిసిపాలిటీలకు వచ్చే ఆదాయంలో అధిక భాగం ఉద్యోగుల వేతనాలు అలవెన్సుల క్రింద ఖర్చు అవుతుందని అన్నారు. సాంఘిక సంస్థల ఆదాయం అభివృద్ధికి కాను, మునిసిపల్ వ్యవహారాల మంత్రి కృషిచేస్తున్నట్టు శ్రీ లక్ష్మణదాసు తెలియచేశారు. స్థానిక సంస్థల ఆదాయం వృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి త్వరలో యోచిస్తున్నదని అన్నారు.

తొలుత మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ వి కృష్ణస్వామి బాపట్ల మునిసిపాలిటీకి సంబంధించిన పథకాలు మంజూరు అయ్యేటట్టు చూడాలని మంత్రిని కోరారు.

బాపట్ల పట్టణ అవసరాలను వివరిస్తూ ఆయన మంత్రికొక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

వ్యవసాయ శాస్త్రంలో గ్రామాభివృద్ధి అధికారులకు శిక్షణ: మంత్రి వివరణ

బిడుబ్రోలు, మార్చి 31— వ్యవసాయంలో డిప్లమా, కోర్సు చదవడానికి 21 మంది గ్రామాభివృద్ధి అధికారులను నాలుగేళ్ళకొకసారి పంపడం జరుగుతున్నదని. ఇకముందు ప్రతిసంవత్సరం ఈ విధంగా ఎంపికలన్న ఆలోచన వున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి లక్కరాజు లక్ష్మణదాసు ఇటీవల ఇక్కడ చెప్పారు

బాపట్లలోని శిక్షణ కేంద్రంలో జరిగిన గ్రామాభివృద్ధి అధికారుల సమావేశంలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రసంగిస్తూ ఈ విషయాలను తెలియచేశారు.

అంతకు ముందు ఆయన బాపట్ల ఎగ్రికల్చరు కాలేజి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీ పి. కుమారస్వామితో బాపట్లలో శిక్షణ కేంద్రం కొనసాగించాలా వద్దా అన్న అంశం గురించి చర్చించారు.

బాపట్లలో ఈ శిక్షణ కేంద్రం వుండాలని దాంట్లో శిక్షణ పొందుతున్న వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శిక్షణ కేంద్రానికి తగిన గృహ వసతి లేకపోతోందని, హాస్టళ్లు మొదలైనవి ఏర్పాటు అయినట్టు వారు మంత్రికి తెలియచేశారు.

వర్గీకృత ప్రకటనలు

విద్యా విషయము

అల్లోపతి D.A.M.P. డిప్లొమా & మెడిసన్ మెడిసిన్ ప్రాక్టికల్ ట్రైనింగ్ 5-5-75 to 21-5-75 ప్రాస్పెక్టస్‌కు 2 M.O Gandhi Medical Institute (Govt Regd) Kalammagudi St, Tirupati

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి మా సంస్థలో సేల్స్ రిప్రెజెంటెటివ్‌గా పని చేసియున్న శ్రీ వి ఎస్. యన్. మూర్తి 1-4-75 నుండి మా సంస్థలో పని చేయడం లేదు. ఎవరైనా ఆ తేదీ లగాయతు ఆయనతో కుదుర్చుకున్న వ్యాపార లావాదేవీలు ఉంటే అవి వారి స్వంతబాధ్యతపై కుదుర్చుకున్నవిగా భావించబడతవి

విజయవాడ బీర్ అండ్ వైన్ స్టోర్సు, గాంధీనగరం, విజయవాడ-3. (ఆంధ్రప్రదేశ్)

వీలునామా నోటీసు

విల్లు కేసు. నెం 2/1975

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా గుడివాడ టవును రావి శోభనాద్రి కుమారుడు భద్రయ్య హైదరాబాద్ జిల్లా హైదరాబాద్ పడమర సబ్-రిజిస్ట్రారు ఇలాకా దాలవగరి గ్రామంలో స నెం. 120 లోని 3-50/9 కొట్టు గుడివాడ స నెం 331/2A లో యు 1 40 సెంట్లు పల్లం భూమి పొట్టూరి వెంకటకుమారికిచ్చి: పడమట దాలవగరిలో 3/59 8 కొట్టు పొట్టూరి మధుసూదనరావుకున్ను: 3/59 10 కొట్టు పొట్టూరి కిశోర్‌కున్ను: 3/59.2 కొట్టు వల్లభనేని జ్యోతికిన్ను: 3/59.3B కొట్టు వల్లభనేనిలక్ష్మికిన్ను 3/59.4 కొట్టు వల్లభనేని సుశీల్‌కున్ను 3/59.4a7 కొట్టు దారి స్థలంపై మేడకట్టుకొనుట కొక్కటి. మేడమీద్దు సగం గుడివాడ M/s రాపోభోనాదిచౌదరి క్లాత్ పాపులర్ వారి కాశీ అన్నపూర్ణమ్మకున్ను: పడమట బాలవగరిలో 60 డి. గ స్థలం 3/09 1 లో 10 కొట్లువారికి. రావి విమలాంబకు డాయింటు రహదారిగా వారి రాకపోకలకున్ను: 112 డ మీల స్థలం పడమట 10 కొట్లువారికి డాయింటు రహదారిగానున్ను, తన జీవితానంతరం చెందు లాగునున్ను మొదలగు సంగతులలో గుడివాడలో తేది 10-6-19.3 న ప్రాపియిచ్చినట్టు కనబడే విలునామాను రిజిష్టరు చేయించకనే అనగా తేది 19-6-73 న గుడివాడలో చనిపోయినందున తెప్పించుకొని విమలాంబ పడమట విలునామాను రిజిష్టరు కమిత్తం ఈ ఆఫీసులో తేది 24-3-75 న దాఖలుచేసినది గనుక పడమట విలునామా ఉత్పత్తి విషయమై గుడివాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో తేది 30.4.1975 వగలు 10-30 గంటలకు సాధారణ వాయిదా వేయబడినది గనుక పడమట విలునామా ఉత్పత్తికి ఆక్షేపించగోరువారు పడమట వాయిదా నాటికి తమకుగల సాక్షి సాక్షిసముదాయంతోటి స్వయముగాగాని లేక క్రమమైన వకీలుద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును సాక్షులకు సమన్లు చేయించుకోవలసిన యెడల వాయిదాకు ఎదో జులు ముందుగా హాజరై సమన్లు చేయించుకొనవచ్చును పబ్లిక్ రిజిస్ట్రారు ఆఫీసు. కె వెంకట్రాయలు గుడివాడ. తె 5 3.15 సబ్ రిజిస్ట్రారు.

కొత్తగూడెం వద్ద రెండు లారీ ప్రమాదాలు

ఇద్దరి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం మార్చి 31— ఇక్కడ గత 27 వ తేదీన జరిగిన లారీ ప్రమాదంలో బందాడీ యువకుడు శ్రీ లక్ష్మణ మరణించాడు. అతని వయస్సు 35 సంవత్సరాలు.

ఇక్కడకు సమీపంలోని జూలూరుపాడు గ్రామంలో మొన్న ఉదయం జరిగిన లారీ ప్రమాదంలో సుమారు అయిదు సంవత్సరాల వయస్సుగల హైమావతి అను బాలిక మరణించింది.

వర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి మందయ్య రాజు ఆరెండు లారీల డ్రయివర్లను అరెస్టు జేసి కొత్తగూడెం అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. కోటేశ్వరరావు తోడ్పాటుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం, మార్చి 31— శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి మనన్నపరించి ఏప్రిల్ 6 వ తేదీన ఉదయం జరపాలని శ్రీకాకుళం భారతీయలోక్‌దళ్ నిర్ణయించినట్లు శ్రీ సిమ్మా జగన్నాథం తెలియజేశారు ఆ రోజున కలెక్టరు కార్యాలయం వద్దకు ఊరేగింపు జరుపుతారు.

550 మందికి ఉచిత నేత్ర చికిత్సలు

ఖమ్మంలో లయన్స్ క్లబ్ ఆధర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, మార్చి 31— ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యర్యాన హైదరాబాద్ సరోజినీదేవి కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న ఉచిత నేత్ర చికిత్సా శిబిరం బెస్ట్ పేషెంట్ పథకానికి కలెక్టరు శ్రీ పి.సి.ఆర్. కె. ప్రసాద్ 26వ తేదీన ప్రారంభించారు.

దాదాపు 7500 రోగులను పరీక్షించారు. డాక్టర్ పి. రంగారెడ్డి, ఆయన బృందం మొత్తం 550 మందికి ఆపరేషన్‌ల నిమిత్తం ఎన్నిక చేశారు.

పద్మశ్రీ డాక్టర్ పి శివారెడ్డి, డాక్టర్ పి రంగారెడ్డి ఆపరేషన్‌లు చేస్తారు. మరి 5000 మందికి రోగులకుకూడా పరీక్ష చేయనున్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

కురుక్షేత్ర పత్నీ విద్యాలయం ఆర్య సమాజ్ సంస్థానుకు చెందిన దయానంద్ జీవితాన్ని, ఆయన చేవలను గురించి వరిశోధించేందుకు ప్రత్యేక అధ్యయన పీఠాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది

భారీ లిక్విడ్ ఆక్సిజన్ యంత్రం

—భారత్ హెవీ ప్లేట్స్ సంస్థలో తయారీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, మార్చి 31— ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ప్లేట్స్ సంస్థ ప్రథమ ఆక్సిజన్ యంత్రాన్ని మొన్న ఉదయం న్యూఢిల్లీలోని మెసర్స్ ఎయిర్ ప్రొడక్ట్స్ కంపెనికి అందజేసింది. దాని శక్తి 58 ఎన్. ఎం/3 హెచ్ ఆర్ ఆ యంత్రాన్ని ఈ సంస్థలో తయారుచేశారు.

ఆ యంత్రాన్ని స్వీకరిస్తూ ఆ యంత్రం నాణ్యంఎల్ల శ్రీ కె కె కపూర్, శ్రీ జి. ఎన్ కపూర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ యంత్రం తయారీకి సుమారు మూడు సంవత్సరాలు పట్టింది. అసలు 21 నెలలలోనే తయారుచేసి ఇస్తామని భారత్ హెవీ ప్లేట్స్ అధికారులు హామీ ఇచ్చారు.

ఆ యంత్రం గంటకు 10 లక్షల సి సి. లిక్విడ్ ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుంది మౌలిక ఇంజనీరింగ్ సహకారాన్ని ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్ లిక్విడ్ సంస్థ అందజేసింది

140 ఎన్. ఎం. శక్తిగల ఆక్సిజన్ యంత్రాన్ని సొంత అవసరాలకోసం భారత్ హెవీప్లేట్స్ సంస్థ ఇంతకుముందే తయారు చేసుకుంది మిగులు ఆక్సిజన్ వాయువును కూడా విక్రయిస్తారు. 24 ఆక్సిజన్ యంత్రాల నిర్మాణానికి ఆ సంస్థకు ఆర్డర్లు వచ్చాయి. రెండు సంవత్సరాలలో వాటిని నిర్మించవలసి వుంది. అందులో రోజుకు 500 టన్నుల ఉత్పత్తి శక్తి గల రెండు యంత్రాలను బోకారో ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం ఆర్డరిచ్చింది.

ఈ సందర్భంగా బి హెచ్. పి. వి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లఫ్టినెంట్ జనరల్ శ్రీ సి. సుందరరావు మాట్లాడుతూ తమ సంస్థలో తయారయ్యే యంత్రాలు విదేశాలలో ఉత్పత్తి చేసే వాటికంటే ఏ విధంగాను తక్కువ నాణ్యం కలవి కావన్నారు.

ప్రాసెస్ ఫ్యాక్టరీలో సమస్యలపై గోష్ఠి

ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ప్లేట్స్ సంస్థ ఏప్రిల్ 23 నుంచి 25 వ తేదీ వరకు ప్రాసెస్ ఫ్యాక్టరీలో సదుకుల పద్వినియోగంపై గోష్ఠి ఏర్పాటు చేసింది. బి హెచ్ పి. వి వంటి సంస్థలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడం ఆ గోష్ఠి ప్రధాన లక్ష్యం.

ఆ గోష్ఠికి కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమ శాఖ కార్యదర్శి శ్రీ మంతోష్ సోంధి ప్రారంభోత్సవం చేస్తారు. దేశంలోని వివిధ ప్రభుత్వ రంగసంస్థల నుంచి, ప్రభుత్వ ఇంజనీరింగ్, డిజైన్ శాఖల, నిపుణులు, విడిభాగాలు ఉత్పత్తిచేసే సహాయచేసే సంస్థల ప్రతినిధులు ఆ గోష్ఠిలో పాల్గొంటారు.

మొన్న సాయంత్రం లెఫ్టినెంట్ జనరల్ సి సుందరరావు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

విద్యాలయ వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మార్చి 31— జాతీయ అభివృద్ధి కార్యక్రమాలలో పుదుచుర్లతో సమానంగా శ్రీదల పాల్గొనవలసిన అవశ్యకతను ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల ఇక్కడ నొక్కి చెప్పారు. డి. కె. డబ్ల్యు. కాలేజి 11 వ వార్షికోత్సవం. తృతీయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, ఉదారబుద్ధిని, విశాల దృక్పథాన్ని విద్యార్థులు అలవరచుకోవాలని ఆయన ఉద్బోధించారు

జిల్లా కలెక్టరు శ్రీ యు కె. రే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వవలసిన అవశ్యకతను పేర్కొన్నారు

నెల్లూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

తొలుత ప్రిన్సిపాల్ కుమారి అహ్మద్ బీ స్వాగతం పలికి, వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీమతి పి పరిమళరే వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ఎంచిపెట్టారు.

విద్యార్థుల వినోద ప్రదర్శనలతో ఉత్సవం ముగిసింది.

విజయనగరం

విజయనగరం, మార్చి 31— స్థానిక మహారాజ శ్రీల కళాశాల వార్షికోత్సవం ప్రిన్సిపాల్ శ్రీమతి బి వి. సీత కుమారి అధ్యక్షతన జరిగినది.

విశాఖపట్నం సెంట్రల్ జైలు సూపరింటెండెంటు శ్రీ సి వి. కపాడి స్నాతకోపన్యాసంచేశారు

కుమారి ఉషారమణి, కుమారి లక్ష్మి దేవి, శ్రీమతి కొరద మురేష్ ప్రసంగించారు.

శ్రీమతి రమాదేవి కపాడియు బహుమతి ప్రదానం చేశారు.

రాత్రికి విద్యార్థినుల వినోద కార్యక్రమాలు జరిగాయి

విసుకొండ

విసుకొండ, మార్చి 31 — ఇటీవల ఇక్కడి ప్రభుత్వం జూనియర్ కాలేజి నాలుగవ వార్షికోత్సవం జరిగినది. బహిరంగ సభకు గవర్నమెంటు హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టరు ఎం వెంకటరమణ అధ్యక్షత వహించారు జూడిషియల్ సెకండ్ క్లాస్ మాజిస్ట్రేటు శ్రీ సి. శ్రీహరిరావు ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎం. త్రయంబకరావు వివేదికను చదివారు. విసుకొండ తహసీల్దారు శ్రీ పి. నాగేంద్రం అటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం కావించారు వైజ్ఞానిక, వినోద ప్రదర్శనలు జరిగాయి

గూటాల

తాళ్ళపూడి, మార్చి 31— ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరానగల గూటాలలో ఇటీవల పరిషత్తు హైస్కూలు 24 వ వార్షికోత్సవం శ్రీ ముత్యాల కొండలరాయుడు అధ్యక్షతన జరిగినది. శ్రీ విడదవోలు రామచంద్రరావు పతాకావిష్కరణ చేశారు.

దొంగతనాలు

పెనుగొండ

పెనుగొండ, మార్చి 31 — ఇటీవల ఇక్కడి ప్రభుత్వం జూనియర్ కాలేజి నాలుగవ వార్షికోత్సవం జరిగినది. బహిరంగ సభకు గవర్నమెంటు హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టరు ఎం వెంకటరమణ అధ్యక్షత వహించారు జూడిషియల్ సెకండ్ క్లాస్ మాజిస్ట్రేటు శ్రీ సి. శ్రీహరిరావు ప్

యూనివర్శిటీల ప్రతిష్ఠ పెంపుదలకు కృషి

ఉస్మానియా అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— విద్యార్థులు క్రమంగా పదవి డిగ్రీలు సంపాయించుకు న్నారు తప్ప వారికి అవి పట్టిగానే దొరకక లేదు అనే అభిప్రాయం. విశ్వవిద్యాలయాలు ప్రజలకు, విద్యార్థి సంరక్షకులకు, ప్రభుత్వం విద్యారంగంపై అప్పచెపుతున్న ప్రభుత్వానికి కలిగించవలసిన బాధ్యత విశ్వవిద్యాలయానికి వున్నదని. ఉపాధ్యక్షులు శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి వక్కాణించారు.

ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రప్రథమ సారిగా మొన్న ఇక్కడి ఉస్మానియా అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయంలో మౌలిక్యాన్ని రాజీపడకుండా చేయడానికి ఇటీవల జరిగిన ప్రయత్నాలను శ్రీ జగన్మోహన్ రెడ్డి ప్రస్తావించారు.

బాధ్యతగల కొన్ని పత్రికలు కూడా విశ్వవిద్యాలయంలో అవకతవకలను కనిపించి. వాటిని సరిదిద్దేందుకు జరుగుతున్న ప్రయత్నాలను సమర్థించడం తమకు చాలా సంతృప్తి కలిగిస్తున్నట్టు శ్రీ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యారంగానికి సేవచేస్తున్నామని, ఈ ప్రాంతానికి సేవచేస్తున్నామని చెప్పుకునే వారుకూడా, అసమర్థులు, అలసత్వం లేకుండా పిల్లోహుంటంగా, నిర్భయంగా విశ్వవిద్యాలయ వ్యవహారాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించే ప్రయత్నం చేయగలరన్న ఆశాభావాన్ని శ్రీ జగన్మోహన్ రెడ్డి వ్యక్తం చేశారు.

పట్టభద్రవిద్యకు పూర్వం జరిగే పరీక్ష అనుకూలా అధ్యాపకులు తమ బాధ్యతలను నిర్వహించకుండా చిత్తశుద్ధితో, నిజాయితీతో, మనిషరహితంగా నిర్వహించగలరన, పరీక్షలు. స్వయంగా జరుగగలవనేది నా ప్రధాన విశ్వాసం అని శ్రీ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యాశ్యాసం ఉద్దేశం పూర్తి కావాలంటే ఇప్పుడున్న పద్ధతులలో కొన్ని మార్పులు, చేర్పులు, కొన్ని సందర్భాలలో విప్లవాత్మక మార్పులు అవసరమని భావిస్తున్నట్టు శ్రీ జగన్మోహన్ రెడ్డి చెప్పారు.

కళాశాలలు విశ్వ విద్యాలయాలలో నే క్రమేణ పతనం అంటుంది క్రమ గుర్తింత బడుతుంది అనే సంగతి మనం గుర్తుంచు చేయాలి. మామూలు పరీక్షలలో ఎవరికి వారు చూచుకుంటూనే ఉంటారు అయితే. ఏకోటక గుండర్ గోళం సృష్టించి క్రమ పద్ధతిలో పురోగమించే విద్యా వ్యవస్థగాన్ని ఆలోచనలకు. ఒడుదుడుకులకు గురిచేయాలనే ప్రయత్నాలు జరిగినప్పుడే విశ్వవిద్యాలయాలలో వారు విస్తృతంగా వ్యవహరించవలసి వుండగలదని అనుకున్నారు.

ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వాతావరణ పరిస్థితి దెబ్బతిన్న పక్షాన అధ్యాపకులు విద్యార్థులు పరస్పర పరస్పర ద్వారా సుహృద్భావ వాతావరణం సృష్టించే కృషి చేయడాన్ని ఉపాధ్యక్షులు ప్రశంసించారు

ఈ ప్రయత్నం పర్యవసానాన్ని మంచి వాతావరణాన్ని సృష్టించి, విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పునరుద్ధరించేందుకు దృఢసంకల్పం. ఆత్మవిశ్వాసంతో అధ్యాపకులు, విద్యార్థులు కృషిచేయగలరన్న ప్రగాఢవిశ్వాసాన్ని శ్రీ జగన్మోహన్ రెడ్డి వ్యక్తంచేశారు.

పట్టభద్రస్థాయిలో నేకాక కింది స్థాయిలో కూడా క్రమంగా మార్పులు తీసుకురావడం జరిగగలదు. శ్రీ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.

అయితే వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు విశ్వవిద్యాలయానికి మాటలతో సహకారం తెలియజేస్తే అది కేవలం పరోక్షంగా వుంటుంది అందుకని వారు చేతలతో తమ బాధ్యతలను ప్రత్యక్షంగా సమర్థంగా నిర్వహించడంద్వారా మన్నన తెలియజేయాలని శ్రీ జగన్మోహన్ రెడ్డి వక్కాణించారు.

1974లో విశాఖలో 1500 రోడ్డు ప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, మార్చి 31— 1974 వ సంవత్సరంలో విశాఖపట్టణం కింగ్ జార్జి ఆసుపత్రిలో 1500 రోడ్డు ప్రమాదాలు నమోదు అయినట్టు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి

1500 ప్రమాదాలలో 300 మందికి దెబ్బలు తగిలినవారని వీరిలో 45 శాతం మరణించారని కూడా ఆ వర్గాలు పేర్కొన్నాయి.

చలనచిత్ర బహుమతి ప్రదానోత్సవం ఏర్పాట్లలో లోపాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 31 — చలనచిత్ర బహుమతి ప్రదానోత్సవాల పందిర్యంగా ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడం వల్ల కొంతమంది శాసనసభ్యులు నిలబడవలసివచ్చింది. మరి కొంతమంది వెనక్కాల కూర్చోవలసి వచ్చింది.

ఉదయం తొమ్మిది గంటలకు జరుగనున్న ఉత్సవానికి 10 నిమిషాల ముందే వచ్చిన శాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య, శాసనసభ్యులు శ్రీ ఎం. శ్రీరాములు రాగా వెనుకకు పోవలసిందిగా సమాచార శాఖ అధికారి ఒకరు చూపించారు. తమకు పంపించిన ఆహ్వాన పత్రాలపై ముందు వరుసల సంఖ్య వున్నదని చెబితే దర్పం అన్నారు.

అయితే, అంతకుముందే అ సీట్లు నిండిపోయాయి.

అదే విధంగా పారితోషికాలు కేటాయించిన స్థానాలలో వేరేవారు కూర్చోవడం వల్ల కొందరు పత్రికా విలేకరులు నిలబడవలసి వచ్చింది.

ఆలస్యంగా వచ్చిన విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు వేనుక కూర్చున్నారు.

ఏర్పాట్లలో జరిగి లోపాలకు ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మి విచారం వ్యక్తంచేస్తూ, క్షమాపణలు చెప్పుకున్నారు.

రాష్ట్ర సినిమా ఉద్యోగుల సమాఖ్య స్థాపన

హైదరాబాదు, మార్చి 31— ఆంధ్రప్రదేశ్ సినిమా ఉద్యోగుల సమాఖ్య అను నూతన సంస్థను వచ్చే నెల 22 వ తేదీన రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

సినిమా థియేటర్ల సంఘం పంపిణీదార్లు, ప్రొడక్షన్ ఉద్యోగుల సంఘాలు ఏకమై ఈ సమాఖ్యను నెలకొల్పుటకు పిలుపునిచ్చినట్టు కన్వీనర్ శ్రీ సలామ్ షహీదీ గత 26 న ఒక ప్రకటన చేశారు.

జాతీయ కనీసవేతనం 40 రూపాయలు చెల్లించే విధంగా యాజమాన్య వర్గాన్ని ఉద్యోగుల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ శ్రీ సలామ్ షహీదీ యాజమాన్యంలో ఒక ప్రతినిధివర్గం రాష్ట్ర కార్మిక మంత్రికి ఒక వినతి పత్రం సమర్పించింది.

ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రాజా రామన్నకు పద్మవిభూషణ్ అవార్డును రాష్ట్రపతి శ్రీ అహ్మద్ బహూకరిస్తున్నప్పటి చిత్రం

23 తాలూకా ఆస్పత్రులలో లేడీ డాక్టర్ల కొరత

నియమించిన వారు చేరడం లేదని అసెంబ్లీలో మంత్రి శ్రీ రాజమల్లు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— తాలూకా ఆస్పత్రులు పెక్కింటిలో లేడీ డాక్టర్లు లేరని వెంటనే నియమించాలని సభ్యులు నేడు శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి, శ్రీ టి. నరసింహారెడ్డి ఫిర్యాదుచేయగా 23 తాలూకా ఆస్పత్రులలో లేడీ డాక్టర్లు లేరని అయితే అసిస్టెంట్ సివిల్ సర్జన్లను తాత్కాలికంగా నియమించినట్టు ఖాళీలేవని మంత్రి శ్రీ రాజమల్లు వివరించారు.

నియమించబడిన డాక్టర్లలో చాల మంది చేరడంలేదని ఇదే సమస్య అని అందువల్ల వారి నియామకాలను రద్దుచేసి ఆ ఖాళీలలో కొత్తగా నియామకాలు చేయడానికి ప్రభుత్వంఆలోచిస్తున్నదనిమంత్రి వివరించారు.

ఆస్పత్రులకు విద్యుత్ సప్లయి అవకతవకగా జరుగుతున్నదని. అందువల్ల గుంటూరు ఆస్పత్రిలో ఇటీవల ఒక హృద్రోగి మరణించాడని శ్రీ వాగిరెడ్డి ఫిర్యాదు చేశారు

దీనిపై విద్యుత్ శాఖ మంత్రితో సంప్రతింపులు జరిపినట్టు. అన్ని జనరల్ ఆస్పత్రులకు కోతలేకుండా విద్యుత్ సప్లయికి ఉత్తర్వు చేశారని అన్నారు.

గుంటూరు ఆస్పత్రిలో పడకల సంఖ్య పెంచాలని శ్రీమతి వజీహున్నిసా బేగమ్ కోరారు.

ఇంకా 40 బెడ్స్ పెంచాలని అలా చిస్తున్నట్టు శ్రీ రాజమల్లు అన్నారు.

శ్రీ వంకా నిత్యానారాయణ ప్రశ్నకు సమాధానమిస్తూ అయిదవ ప్రణాళిక కాలంలో ఏలూరు ప్రాంతం ప్రజలు 20 లక్షల రూపాయలు వసూలు చేసినట్టయితే అక్కడ జనరల్ ఆస్పత్రి నెలకొల్పగలమని ముఖ్యమంత్రి అన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శించే వేళలు

హైదరాబాదు మార్చి 31— ఏప్రిల్ 1 వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీవరకు వేసవి కాలంలో నెహ్రూ జూలాజికల్ పార్కును ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సందర్శించవచ్చు.

గనుల రాయల్టీలపై పన్ను విధింపు

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ఆంధ్రప్రదేశ్ (అనిజాల తత్వకరం హక్కులు) పన్ను బిల్లును అసెంబ్లీ మొన్న ఆమోదించింది, రాష్ట్రంలో వి గనుల కొండదారులు రాయల్టీ చెల్లించే రాయల్టీపై పన్ను విధించడానికి ఈ చట్టంవల్ల వీలు ఏర్పడుతుంది

ఎక్సయిజు శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి బిల్లును ప్రతిపాదించారు.

బిల్లును ప్రతిపాదించిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తీర్మానం చేసుకుని, పన్ను విధింపు వల్ల వచ్చే ఆదాయాన్ని గనుల ప్రాంతాన్ని, రోడ్లను అభివృద్ధి చేయడానికి వినియోగించనున్నట్టు చెప్పారు. రోడ్లు వేసినపుడు, అదిలాబాదు జిల్లాలోని అసిఫాబాదు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంల మధ్య దూరం వందల కొలదీ మైళ్ళుతగ్గిపోగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

బిల్లు చట్టం రూపం పొందినప్పుడు, పన్నుల వసూలు ద్వారా సాలువరిని 60 లక్షల రూపాయలు ఆదాయం లభించగలదని శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు

రాయల్టీ పెంచితే, పన్నుకూడా పెరుగుతుందని ఆయన చెప్పారు.

వృద్ధ రంగస్థల నటులకు ఆర్థిక సహాయం

ప్రభుత్వానికి శ్రీ గంట్లాన సూర్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 31— రంగస్థల నటులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం సహకార సంఘాలను కాని, ఇటీర ఏరికలను కాని ప్రోత్సహించాలని శ్రీ గంట్లాన సూర్యనారాయణ గత 24న శాసనసభలో సూచించారు.

రంగస్థలంపై ఉన్నప్పుడు ప్రజల మన్ననలు పొందిన వారు అవసాన కాలంలో ఆర్థిక ఇబ్బందులవల్ల కష్టపడి జీవితం గడుపుతున్నారని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

మరణి కలపెనీలో బదేళ్లు నటుడుగా పనిచేసిన తమకు కళాకారుల సాదక బాధకాలు పూర్తిగా తెలుసునని ఆయన చెప్పారు.

ప్రముఖ కళాకారుడు శ్రీ అకెళ్ళ అప్పారావు తిండికి మాడి రోడ్డుపై పిక్కలేని చావు చచ్చే అలవి శవం దగ్గరకు కూడా ఎవరు వెళ్ళలేదని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

నభలు — సమావేశాలు

విజయవాడ, మార్చి 31— కృష్ణా జిల్లా గుడివాడ సమితిలోని ముదినేపల్లి గ్రామంవద్ద ఏప్రిల్ మూడవ తేదీ ఉదయం 9.30 గంటలకు వడకోర ఉత్పత్తికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభోత్సవంచేస్తారు. పథకం కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షత వహిస్తారు.

బస్సు ప్రమాదంలో పది మందికి గాయాలు

పార్వతీపురం, మార్చి 31— పార్వతీపురం నుంచి బేతంచెర్లమీదుగా సీపి టనగర్ పోవున్న బస్సు పార్వతీపురానికి 20 కిలో మీటర్ల దూరంలో గల లోయలో పడి పది మందికి గాయాలు తగిలాయి ఇద్దరికి మాత్రం తీవ్రమైన గాయాలు తగిలాయి. డ్రైవరు పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

తూర్పుగోదావరి జిల్లాలో రెండవ పంట దిగుబడి

(2 వ పేజీ తరువాయి)

అంబాజీపేటలో శ్రీ సిరిగినీడి రామచంద్రరావు వ్యవసాయ క్షేత్రంలో రత్న, బి ఇ టి 14-44 సి 36-62, 28-13 వరి రకాలు అధిక దిగుబడిని ఇచ్చాయి.

తర్వాత పి. గన్నవరం సమితిలోని కె. పెదపూడి గ్రామంలో వి. డి. ఓ. శ్రీ పి. వంకటేశ్వరరావు వ్యవసాయ కూలీ రాజమండ్రి డివిజన్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఇ. వి. ప్రసాదరావుగార్ల పెదపూడి గ్రామంలో రెండవ పంట కార్యక్రమాన్ని వివరిస్తూ మొత్తం గ్రామంలో 457 ఎకరాలకు 440 ఎకరాలలో రెండవ పంట వేసినట్టు డిసెంబరు 15 వ తేదీలోగా 145 ఎకరాలలోను, 31 వ తేదీలోగా 230 ఎకరాలలోను, జనవరి నెలలో 65 ఎకరాలలోను విత్తనాలు నాటినట్టు వాటిలో రత్న, జయ, తెల్లహంస రకాలు వేసినట్టు చెప్పారు.

అటుపిమ్మట అమలాపురం సమితిలో 39 331 ఎకరాలలో రెండవ పంట వండించినట్టు. అందులో ఆర్. పి 4-14 రకం 18,890 ఎకరాలలోను, జయ 14,671 ఎకరాలలోను, వి. 36:21 4 180 ఎకరాలలో, బి. ఆర్. 10 150 ఎకరాలలో, రత్న 2,500 ఎకరాలలో, మసూరి, తదితర రకాలు 930 ఎకరాలలో, ఆర్. వి. 6-17 30 ఎకరాలలో వేయబడినట్లు వి. డి ఓ, శ్రీ ఎస్. మధుసూదనరావు తెలియచేశారు.

కోడూరుపాడు గ్రామంలో శ్రీ నడింపల్లి రామభద్రరాజుకు చెందిన 10 ఎకరాలలో అధునాతన పద్ధతులలో అధికాదుల సూచనల ప్రకారం మిత్ర వ్యయంతో వండించిన జయ వరి రకం క్షేత్రం చూపించారు.

అల్లవరం గ్రామంలో శ్రీ బండిగుప్తాపు సత్యనారాయణకు చెందిన ప్రభుత్వ ప్రదర్శన క్షేత్రంలో వి. 36-21, జయ రైతు పద్ధతి, ప్రభుత్వ పద్ధతి, కలగలుపు పద్ధతులపై వండ దిగుబడుల తేడాలను చూపించారు. అక్కడే శ్రీ బి. సీతారామాంజనేయ రాజుకు చెందిన వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో వి 36:26 వరి రకం కూడా పై పద్ధతులలో వున్న తీరును చూపించారు.

అటుపిమ్మట దర్శించిన గోడి గ్రామంలో శ్రీ ఆర్. వి. ఎస్. సూర్యనారాయణరాజు కొన్ని బట్టలకుగాను శాసనసభ విన్న ప్రదర్శన క్షేత్రంలో వి. 36:26, జయ వరి రకాలు అధిక దిగుండి ఇచ్చాయి. అక్కడే శ్రీ ఆర్. పి రామకృష్ణరాజుకు చెందిన ప్రదర్శన క్షేత్రంలో "వెరైటల్ మిని కిట్స్" లో వి 1612-1, ఆర్. వి. 4-14, బి. ఇ. టి. 1991 వరి రకాలు అధిక దిగుబడి పద్ధతిని ఓటుకు పెట్టారు.

బడులను, శ్రీ ఆర్. లక్ష్మీనరసింహరాజుకు చెందిన హైటెక్ పేనెడిమెంటు మినీ కిట్‌లో బి. ఇ. టి. 1991 నోవి వరిరకం ప్లాటును చూపించారు.

ముమ్మిడివరం సమితిలో దాళ్వా పంటలో స్వల్పకాలిక రెండవ పంటలో 41 వేల 12 ఎకరాలలో వండించబడినట్టు. అందులో ఆర్. పి. 4-14 వరిరకం 15 వేల 800 ఎకరాలలో, జయ 9 500 ఎకరాలలో, రత్న 4,872 ఎకరాలలో, తెల్లహంస 2 600 ఎకరాలలోను, బి. ఇ టి 1522 రకం 210 ఎకరాలలో, బి. ఇ. టి. 1991 రకం 150 ఎకరాలలో, బి. ఇ టి. 1039 రకం 145 ఎకరాలలో, ఆర్. పి. 193-1 రకం 15 ఎకరాలలో, బి ఆర్. 8 రకం 250 ఎకరాలలో కావేరి రకం 120 ఎకరాలలో వేసినట్టు వి. డి ఓ శ్రీ ఎస్. రామచంద్రరావు తెలియచేశారు.

శ్రీ నడింపల్లి విశ్వనాథరాజు, శ్రీ గ్రంథి వెంకట్రావు, శ్రీ పి. రామతీర్థలకు చెందిన ప్రదర్శన క్షేత్రాలలో పైన పేర్కొనబడిన అధిక దిగుబడి వరి రకాల స్వల్ప కాలిక పంట చూపించారు.

కోనసీమ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎం.వి రామమూర్తి కొనసీమలో దాళ్వా పంటకు తమ బ్యాంకు మొత్తం 32 లక్షల రూపాయలు ఋణాలు అందజేసినట్టు చెప్పారు.

కాకినాడ పత్రికా రచయితలతోపాటు ఈ పర్యటనలో జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ భమిడిపాటి జగన్నాథరావు కూడా పాల్గొన్నారు.

—చల్లా అనంతపద్మనాభస్వామి

84 కోట్లకుపైగా అదనపు పద్దులు

శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— నేటితో పూర్తియయ్యే ఆర్థిక సంవత్సరంలో మరికొన్ని బట్టలకుగాను శాసనసభ విన్న ప్రదర్శన క్షేత్రంలో సి. 36:26, జయ వరి రకాలు అధిక దిగుండి ఇచ్చాయి. అక్కడే శ్రీ ఆర్. పి. ఎస్. సూర్యనారాయణరాజు ప్రదర్శన క్షేత్రంలో "వెరైటల్ మిని కిట్స్" లో వి 1612-1, ఆర్. వి. 4-14, బి. ఇ. టి. 1991 వరి రకాలు అధిక దిగు పద్దును ఓటుకు పెట్టారు.

84 57 07,400 రూపాయలమేరకు అదనపు పద్దులను శాసనసభ ఆమోదించింది.

ఈ పద్దు ఆమోదించాలనే తీర్మానం ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రతిపాదించగా చర్చలేకుండానే సభపతి ఓటుకు పెట్టారు.

విద్యార్థి నాయకుని అరెస్టు: విప్లవ రచయితల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, మార్చి 31— ఆంధ్రప్రదేశ్ విప్లవ రచయితల సంఘం కార్యదర్శి శ్రీ కె. రామారావు రాష్ట్ర పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ రావి కొండ విశ్వనాథశాస్త్రి సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ రాష్ట్ర రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ వెంకటరమణని అరెస్టు చేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు

విద్యార్థుల విప్లవోద్యమాన్ని అణచడానికి ప్రభుత్వం దుర్మార్గాలు గైకొంటున్నందుకు గర్హించవలసిందని ప్రజాస్వామ్య శక్తులకు వారు విజ్ఞప్తి చేశారు.

"దోపిడీదారుల పరిపాలనకు వ్యతిరేకంగా విప్లవార్థంగా యువకులు పోరాడుతున్నందుకు సహజమైన ప్రకటిస్తున్నాము" అని వారు పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగులపై కేసుల ఉపసంహరణ

ప్రభుత్వం ఉపేక్షించిన రైల్వే ఉద్యోగుల సమ్మెతో పాల్గొనినందుకు 41మందిని రైల్వే ఉద్యోగులపై పెట్టిన కేసులను ఉపసంహరించారు.

విజయవాడలో బస్‌స్టాండు వద్ద ఆర్.టి.సి. సిబ్బంది ధర్నా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 31— ఎ. పి ఎస్. ఆర్. టి సి. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా ప్రాంచి ఆధ్వర్యాన బందరు, నూజివీడు గుడివాడ, విజయవాడలోని ఆరు యూనిట్లకు చెందిన 200 మంది నేటి ఉదయంనుంచి ఇక్కడ ఆర్. టి సి బస్ స్టాండుకు ఎదురుగా ఈ "ధర్నా" ప్రారంభించారు.

ఏప్రిల్ 2 వ తేదీన సమ్మె బాలెట్‌ను నిర్వహిస్తామని, ఏప్రిల్ 21 తేది కాని, నాడు పరిష్కారి సమ్మెను కొనసాగించే అవకాశం కలదని కృష్ణా ప్రాంచి కార్యవర్గం తరపున శ్రీ టి. రామారావు తెలియచేశారు.

ఈ ధర్నా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి డిపోవద్ద నిర్వహిస్తున్నారని, కృష్ణాజిల్లాలో ఒక తిరువూరు డిపోకు చెందినవారు ఎవ్వరూ ధర్నాలో పాల్గొనలేదని తెలియవచ్చింది.

వెంటనే "పే" కమిటీని ఏర్పాటుచేసి జీతాలను సవరించే కార్యక్రమాన్ని చేపట్టకపోవడం వల్ల తమ అసంతృప్తిని తెలియచేస్తూ, మరి 20 కోర్కెలతో ఒక తీర్మానాన్ని నేడు యూనియన్ విడుదల చేసింది.

విజయనగరంలో శ్రీ కృష్ణన్‌కు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 31— ప్రముఖ పెర్సన్ అవార్డు పద్మభూషణ్ కృష్ణన్‌కు, ఇతర అవార్డులకు స్థానిక జేసీస్ క్లబ్ తరపున సన్మాన సభ్యత్వ సన్మానం చేశారు. పెన్షనర్ పోటీల పందిర్యంగా వారు ఇక్కడికి వచ్చారు.

సన్మానసభకు శ్రీ వి. మల్లికార్జునుడు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. వీరభద్రరావు స్వాగతం చెప్పారు.

శ్రీ కృష్ణన్‌కు ఒక మెమెంటో బహూకరించారు.

శ్రీ డి. వి. భద్రం

అఖిల భారత సహకార శాఖల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ఇక్కడి సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగి శ్రీ డి. వి భద్రం సహకార శాఖ ఉద్యోగుల, అఖిల భారత సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఇటలీ, బీహార్ రాష్ట్రంలో వి పాట్నాలో జరిగిన ప్రభుత్వోద్యోగుల సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో 16 రాష్ట్రాలనుంచి 100 మంది ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

ఉపాధ్యక్షులు తదితర పదవులకు ఒరిస్సా, కేరళ, కాశ్మీర్ మొదలైన రాష్ట్రాలకు చెందినవారు ఎన్నికయ్యారు.

దేశంలో సహకార ఉద్యమాభివృద్ధికి సమన్వయంతో కృషి జరుపుటకు సహకార రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రయోజనాలు పరిరక్షించడం ఈ సమాఖ్య ధ్యేయాల్లో ముఖ్యమైనది.



సుఖదాంపత్య జీవితం పొందండి !

భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)

సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి

పక్షవాతము, శీఘ్రస్కలనము, మధుమేహ్యాధులు, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరముల బలహీనతకు పవర్ ఎలక్ట్రిక్ మెషిన్‌తోను, మందులలోను చికిత్స చేయబడును.

సంప్రదించువేళలు : ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు. సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం॥ 9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట - విజయవాడ-3 ఫోన్ : 74658

కవుతరం గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

Ro; No 50/75 Dated 29-3-75

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కవుతరం గ్రామపంచాయితీలో యీ క్రింది వివరించిన పని చేయుటకు, లైటింగు మరియు సేవరీ సామానులు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు ది 15-4-75 వ తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు యీ క్రింది పంతకము చేయ దినవారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనండి అదే రోజు గం॥ 4.30 కి లక్ష తెరువబడును. టెండరు పరకులు యితర వివరములు పంచాయితీ ఆఫీసు పని దినములలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరం	ఎస్టిమేటు రూపాయలు	ధరావతు రూ.
1.	పంచాయితీ ఆఫీసు భవనం పిల్లిండుట	300,00/-	1500/-
2	1975-77 సంవత్సరాలకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	—	25/-
3	1975-76 సంవత్సరానికు కావలసిన లైటింగు సామానులు అనగా స్విచ్చులు, ట్యూబులైట్లు వగైరా. ఫిలిప్స్, బెంగాల్ జి.ఇ సి కంపెనీలవి మాత్రమే	—	50/-

(సం) సిహెచ్. సంజీవరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



మా వద్ద ఇంటర్‌నేషనల్ 434 ట్రాక్టరుకు, ఒరిజినల్ ఇంపోర్టెడు, పిస్టనులైనర్ రింగ్స్ కిట్‌లు రెడిస్టాకు సుండి దొరుకును.

అన్ని రకముల ట్రాక్టర్లకు (బైలారస్, డి. టి. 14, U 500 ఇంటర్‌నేషనల్ B-275) కావలసిన విడిభాగములు కూడ సరసమైన ధరలకు లభించును.

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

ఫోన్ నెం. 74199, పోస్టు బాక్సు నెం. 365
ప్రకాశం రోడ్డు, విజయవాడ - 520002

బ్రాంచి: 11-4-650, లక్డి-కా-పూల్
ముంతాజ్ మంజిల్ ఎదురుగా, ఫోన్ నెం. 32848
హైదరాబాద్ - 500004

రిషికపూర్‌కు సుస్వాగతం!...
రఫూచక్కర్ శతదినోత్సవాలకై హైద్రాబాద్‌కు విచ్చేస్తున్న రిషికపూర్ విమానంలో.. నేటి మధ్యాహ్నం 4-30కి....
విజయవాడ: శ్రీవనకదుర్గ థియేటర్(A/c)కు రాత్రి 8 గం.లకు...పైజాగ్: సంగీత్(A/c)కి విచ్చేసి స్టేజిపై ప్రేక్షకులను కలుసుకుంటారు!
రిషికపూర్‌కు మా సుస్వాగతం!

GOLDEN శ్రీవెంకటరమణా పిక్చర్స్(విజయవాడ) Sudha

ఆగ్నేయ రైల్వే

గూడ్సు ట్రాఫిక్ సరుకు రవాణా రేట్లలో సర్దుబాట్లు

ది 1—4—75 నుండి అమలు

ది 1 ఏప్రియల్ 75 నుండి గుడ్సు ట్రాఫిక్‌లో రవాణా రేట్లు క్రింద సూచించిన విధముగా సవరించబడినవని ఎల్లరకు తెలియజేయడమైనది.

ఆహార ధాన్యములు, పప్పు దినుసులు మరియు తత్సంబంధమైన సరుకులు రహా (క్లాసిఫికేషన్)లో మార్పు:

ఆహార ధాన్యములు, పప్పు దినుసులు మరియు తత్సంబంధమైన సరుకులు ఇప్పుడు మామూలు సరుకు రవాణా తరహాకు చెందకుండా ప్రత్యేకముగా వాటిని ఇప్పుడు ఆగ్నేటితోపాటు చేర్చుడి వాటరేట్లు ఈ క్రింది విధముగా మార్చబడినవి:

నెం.	సరుకు వివరం	చిన్న మొత్తంలో	ఇప్పటి తరహా వెగన్ లోడ్స్	రిబేట్ చిన్న	చేసిన తరహా వాగన్ లోడ్స్
1.	ధాన్యములు దినుసులు డివిజన్ ఎ	45 పి	32 5 ఆర్	60	37.5
2	ధాన్యములు, దినుసులు డివిజన్ బి	45 పి	30. ఎ(స్పెషల్)	55	35
3	ధాన్యములు, దినుసులు ఎస్.ఓ.సి.	67.5 పి	57 5 బి	75	57.5
4	ఎప్పుడు పిండి	50 పి	37.5 ఆర్	60	40
5	పిండ్లు	50 పి	35 ఎ	60	37.5
6	బర్గార్ గోధుమ	50 పి	35 ఎ	60	37 5
7.	బియ్యం(Rice parched)	90 పి	80 బి	95	80

పై చెప్పిన విధముగా ఆహారధాన్యములు పప్పుదినుసులు మరియు తత్సంబంధమైన సరుకుల తరహాలో మార్పు చేసినందున 16—9—74 నుండి 500 కి. మీ. వరకు 16 2/3% 500 కి. మీ. పైన 22% పొన్నుగా విధించబడుతున్న అదనపు చార్జీలు పైవాటిపై ది. 1—4—1975 నుండి విధించబడును.

ఆహార ధాన్యములు పప్పుదినుసులు మరియు తత్సంబంధమైన సరుకులపై విధించుడు ట్రాన్‌షిప్‌మెంటు (చేరివేత) చార్జీలు:

పై చెప్పినవాటిపై ది. 1—4—75 నుండి జనరల్ గూడ్సు ట్రాఫిక్‌పై వలె ఒకేమాదిరిగా వుండులాగు ఈక్రింది విధముగ "ట్రాన్‌షిప్‌మెంట్" చార్జీలు వసూలు చేయబడును.

వివరణ	క్వింటాల్ ఒకటికి రేటు
i) On traffic chargeable on any minimum weight other than carrying capacity as well as smalls	35 Paise
ii) On traffic chargeable on carrying capacity of wagon	30Paise

ఎగుమతికి ఉద్దేశించబడిన ఇనుపధాతువు (బనస్ ఓర్)

ది. 1-4-1975 నుండి ఎగుమతికి ఉద్దేశించ బడిన లేక దేశంలో కదలికకు వచ్చుచుండు 'బనస్ ఓర్' క్లాస్ 42 5 (వెగన్ లోడ్స్) క్రింద చార్జీ వసూలు చేయబడును.

ది. 1-4-75 నుండి పప్పు మార్పుల వివరములు స్టేషన్ మాస్టరు లేక గూడ్సు సూపర్‌వైజర్ లేక కమ్మర్షియల్ సూపరింటెండెంట్. ఆగ్నేయ రైల్వే 14 స్ట్రాండ్ రోడ్ (8 వ ఫ్లోర్) కలకత్తా-1 వారి ఆఫీసునుండి పొందవచ్చు

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10. Editor Narla Venkateswara Rao

దక్షిణవియత్నాంలో సగం విమోచన దళాల అధీనం

13 రాష్ట్రాలపై వియత్కాంగ్ పూర్తి ఆధిపత్యం

సైగాన్, మార్చి 31— దక్షిణ వియత్నాంలో అధ్వరంగా పగభాగం ఇప్పుడు జాతీయ విమోచనదళాల అధీనంలో వున్నట్లు నేడు ప్రకటించిన అధికారికమైన అంకెలు తెలుపుతున్నాయి విన్న దానాంగ్ సు నియుక్తి సైన్యాలు పట్టుకోవడంలో పగ భాగం వారి వశమైంది

దక్షిణ వియత్నాంలోని మొత్తం 6,000 చదరపు మైళ్ళ స్థీర్ణంలో దానాంగ్ 25శాతం మాత్రమే ఇప్పుడు ప్రభుత్వదళాల అధీనంలో వున్నది మిగతా 25 శాతం జాతీయ విముక్తి సేనల అధీనంలో కాని, లేక ఉభయ పక్షాల మధ్య వివాదంలో కాని వున్నది.

దక్షిణ వియత్నాంలోకల మొత్తం 41 రాష్ట్రాలలోను జాతీయ విముక్తి సైన్యాలు 13 రాష్ట్రాలను పూర్తిగాను, మరి అదు రాష్ట్రాలలో కొన్ని భాగాలను స్వాధీనంలో వుంచుకున్నాయి. ఉత్తర ప్రాంతంలోని మొత్తం అయిదు రాష్ట్రాలను, కేంద్ర ప్రాంతంలోని 12 రాష్ట్రాలలో అరింటిని అవి పట్టుకున్నాయి.

ఇకపోతే, మెకాంగ్ రాష్ట్రంలోని పశ్చిమ సైగాన్ ప్రాంతంలోని రెండు రాష్ట్రాలపై కూడా విమోచనదళాల ఆధిపత్యం వున్నది 1971 లో వేసిన అంచనాల ప్రకారం ప్రస్తుతం ఈ సైన్యాల అధీనంలో వున్న ప్రాంతాలలో 30 లక్షలమంది ప్రజలు నివసిస్తున్నారు.

విమోచన సైన్యాల పురోగమనం కారణంగా ఎంతమంది ప్రజలు భాధపడినారు ఇప్పటికి ఖచ్చితమైన అంకెలు లేకపోయినప్పటికి. దాదాపు 20 లక్షలమంది శరణార్థులయినట్లు సైగాన్‌లో అధికారులు పేర్కొంటున్నారు.

తాత్కాలిక విప్లవ ప్రభుత్వం హెచ్చరిక

ముందుగా అనుమతి తీసుకోకుండా విదేశీ నౌకలు, విమానాలు నేటినుండి దానాంగ్ జిల్లాలోకి ప్రవేశించడానికి అనుమతించబోమని దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం ప్రకటించింది.

విప్లవ ప్రభుత్వం వ్యవసాయ వ్యవహారాల అధికారి మేజర్ ఫాంగ్‌నామ్ ఈ విషయం తెలియజేస్తూ, దానాంగ్ ప్రాంతాలలో పౌరులను భాధించేయించే మిషతో అమెరికా తదితర దేశాలు నౌకలనంపే క్రిమినలు దర్యాప్తు తమ ప్రభుత్వం ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇలా వుండగా, దానాంగ్‌లోని విమోచన సైన్యాలు స్వాధీనం చేసుకున్న ప్రాంతాలలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కలుగజేస్తున్నట్లు హనోయి రేడియో ప్రకటించింది.

వేలాది ప్రభుత్వ సైనికుల తిరుగుబాటు

దానాంగ్‌పై జాతీయ విమోచన సైన్యాల దాడికి మద్దతుగా వేలాది దక్షిణ వియత్నాం అధికారులు, సైనికులు, ఇతర ఉద్యోగులు తిరుగుబాటు జండా తమవైపు చేరినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ విన్న ప్రకటించింది.

ఇప్పుడు దానాంగ్‌పై పూర్తి ఆధిపత్యం దేశభక్తియుతమైన సైన్యాలకు, ప్రజలకు దక్కినట్లు విమోచన సైన్యాలు విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నాయి

ప్రెసిడెంట్ థియూపై ప్రతిపక్షాల విమర్శ

దానాంగ్ పతనానికి ప్రెసిడెంట్ థియూ కారకుడని ప్రతిపక్షాలు బాహాటంగా విమర్శించాయి. వెంటనే థియూ అధికారంనుంచి వైదొలగకపోతే, సైగాన్ కూడా చేయిజారి పోవచ్చునని ఈ పార్టీల నాయకులు హెచ్చరించారు.

చైనా వ్యాఖ్య

టోక్యో, మార్చి 31— దక్షిణ వియత్నాంలో జాతీయ విమోచన సైన్యాల దాడి, దురాక్రమణ జరుపుతున్న సైగాన్ కీలుబొమ్మ సైన్యంపై నిర్ణాయకమైనదిగా నవచైనా వార్తా సంస్థ అభివర్ణించింది.

సైగాన్ రాకకు సైనిక కమాండర్ తిరస్కృతి

సైగాన్, మార్చి 31— విమోచన దళాలకు లోబడియున్న ఉత్తర రాష్ట్రాలలోని దక్షిణ వియత్నాం దళాల కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ క్వాంగ్ ట్రాంగ్‌ను సైగాన్ రావలసిందిగా విన్న ప్రెసిడెంట్ థియూ పంపిన ఆదేశాలను తిరస్కరించారు తీరంలోని ఒక నౌకలోనే అయన వుండిపోయాడు.

సైగాన్‌కు 288 కిలోమీటర్లు ఈశాన్యంగావున్న తీరంలో విడిదిచేసివున్న ఒక నౌకలో వున్న కమాండర్‌ను సైగాన్‌కు అత్యవసర సమావేశం నిమిత్తం తీసుకురావలసిందిగా థియూ హెలికాప్టర్‌ను పంపినప్పటికి, అయన తిరస్కరించినట్లు సైనిక వర్గాలవారు చెప్పారు.

కర్ణాటకపై తొలి ఇన్నింగ్స్‌లో బొంబాయికి 65 పరుగుల ఆధిక్యత

బొంబాయి మార్చి 31— రంజీ ట్రోఫీ ఫైనల్ పోటీలో నేడు మూడవ రోజున, కడటి విజేతలు కర్ణాటకపై బొంబాయి జట్టు 65 పరుగుల తొలి ఇన్నింగ్స్ అధిక్యత సంపాదించింది.

లంచ్ విరామ సమయానికి 28 నిమిషాల ముందు 305 పరుగులకు బొంబాయి జట్టు ఆలౌట్ అయింది. కర్ణాటక జట్టు విన్న ఉదయం సగం తొలి ఇన్నింగ్స్‌లో 240 పరుగులు చేసింది.

కుడిచేతి చూపుడువ్రేలు గాయపడివున్న సునీల్ గవాస్కర్ 96 పరుగులుచేసి అజేయంగా వున్నాడు భాగస్వాములు లెక్కపోవడంతో గవాస్కర్ సెంచరీ చేయలేకపోయాడు.

లంచ్ సమయానికి కర్ణాటక వికెట్ నష్టపోకుండా రెండవ ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు చేసింది.

హాకీ అభిమానులకు పోలీసు లాఠీచార్జిలో గాయాలు

మొదాబాదు, మార్చి 31— లక్నోలో జరుగుతున్న ప్రపంచం కప్ హాకీ విజేతలను అభినందించడానికి రైల్వేస్టేషనుకు వెళ్ళిన హాకీ అభిమానులను అదుపు చేయడానికి పోలీసులు లాఠీలు ఉపయోగించినపుడు పలువురు గాయపడినట్లు తెలుస్తున్నది.

లక్నోలో ఘనస్వాగతం

లక్నో, మార్చి 31— హాకీ హీరోలకు నేడిక్కడ బారాబాంగ్ రైల్వే స్టేషన్‌లో వీరోచిత స్వాగతం లభించింది.

వారికి స్వాగతంచెప్పడానికివచ్చినవేలాది మందిలో గవర్నరు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఉత్తరప్రదేశ్ క్రీడల మంత్రి లక్ష్మీపతి త్రిపాఠి వున్నారు ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ రావడం అలస్యమైంది. అయన వచ్చేవరికి హాకీ జట్టు వెళ్ళిపోయింది.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 2

విజయవాడ

ఉ॥ 6.05 భక్తిరంజని. దేశభక్తిగీతం, 7.00 వాద్యబృందం. 7.15 లయవిన్యాసం, మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.05 అల్లం రాజు సోమేశ్వరరావు.1.10 వనితావంటలు. 1.20 చిత్రతరంగిణి. 1.30 మహిళా సమాజం. 2.10 కల్పలత. సా॥ 5.30 అల్లం రాజు సోమేశ్వరరావు.6.40 చిత్రతరంగిణి. 6.30 మధువన్. 7.15 ముఖాముఖి: వార్తా వాహిని. 7.40 నేద్యసమాచారం. 8.10 యువవాణి 9.30 రాగం, తానం, పల్లవి

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని: తరంగాలు 7.00 ఇంత సమ్మేళనం. 7.15 ఈ పాట నేర్చుకుందాం. 7.30 చిత్రసీమ. 7.45 లలిత సంగీతం: వేదవతి ప్రభాకరరావు. 8.20 సాంత్రీ రవీంద్రన్. మ॥ 12.05 సంగీత సుధ ఎ.కె.సి.నటరాజన్: క్లారినెట్, 12.20 హిందీ పాఠం. 1.10 చిత్రసీమ. 1 25 పాడి పంట. 1.01 మహిళా సమాజం: నేటి పరిస్థితుల్లో స్త్రీల బాధ్యత ప్రసంగం. సా॥ 6.30 గ్రామసీమలు. 6.55 మాట మంతి. 7.15 ఇల్లువాకిలి: రైతులకు సూచనలు తానవద్దగేయం. 7.40 వేద్య సమాచారం. 8.00 సాంత్రీ రవీంద్రన్. 8.30 మీరుకోరిన పాటలు. 9.15 రసతరంగం: సంగీతంలో చందమామ. సమర్పణ: పాలగుమ్మి విశ్వనాథం. 9.45 రాగం, తానం, పల్లవి: నేత శ్రీరామశర్మ: వయోలిన్ మధురై టి. శ్రీనివాసన్: మృదంగం.

హైదరాబాద్ — బి

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరేనాం. 7.05 లలిత సంగీతం: ఎస్. రమణి. 7.20 తరుణ తరంగిణి: స్వీయకవితలు: కె. ప్రేమ. వసంతకుమారి. 7.30 ఫిల్మిగానే. 8.10 హిందుస్థానీ సంగీతం: షీలాపాయి: సితార్ 8.25 చిత్రసీమ. మ॥ 1.45 వాద్యసంగీత్. 2.00 శాస్త్రీయ సంగీత్. 2.30 వాద్య సంగీత్. సా॥ 5.30 కర్ణాటక సంగీతం: జి. కృష్ణవేణి: వీణ. 6.45 ఫిల్మిగానే. 7.05 పాశ్చాత్య సంగీతం. 7.20 చిత్రసీమ. 7.50 మీరు అదివారా: 9.00 శాస్త్రీయ సంగీత్. 9.30 వైరంగ్.

మద్రాస్ — బి

ఉ॥ 7.15 మెల్లిపై. 7.25 సంగీత్. సా॥ 5.50 తిరై మెట్టుగల్. 6.00 పాశ్చాత్య సంగీతం. 7.15 ఇళయభారతం. 8.15 ఇమామ్ హుస్సేన్ ఖాన్ సితార్. 9.15 స్పాట్‌లైట్. 9.30 పుట్టినరోజు: నాటిక రచన: బి. కె. రావు. 10.00 పాశ్చాత్య సంగీతం.

విపణివీధి

బంగారం, వండి ధరలు

బొంబాయి, మార్చి 31—

బంగారం స్టాండర్డ్	539.00
వెండి (.999)	1027.00
" (.916)	1010.00

మద్రాసు, మార్చి 31—

వెండి కిలో	1050.00
" పదిగ్రాములు	10.60

చక్కెర

మద్రాసులో	428.00 430.00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	161.00
మూడవ రకం	148.00

తప్పక దయచేసి దర్శింపుడు
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామివారి ఆధ్వర్యమున
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞము
హైద్రాబాదులో — ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో
108 హోమకుండములలో నాలుగు వేదములహవనమున్ను, పారాయణమున్ను
ది. 12-4-75 నుండి 18-4-75 వరకు జరుగును
ఆంధ్ర దేశములోని అందరు వేదవండితులు ఆహ్వానింపబడిరి.
వీరందరికి తామ్ర ప్రశంసా పత్రములు సమర్పింపబడును.



పది దినమ్ములలోన ఫలితమ్ము పొందేవు

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
బ్రహ్మాండమైన ఉగాది కానుక
రు.6,94,000
8,238 బహుమతులలో
మొదటి బహుమతి: రు.1,00,000
ప్రతి సీరీసుకు
నాల్గవ డ్రా: ఏప్రిల్ 11, 1975
టికెట్ ఖరీదు రు. 1/-
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-66, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్-500001
ASP/APSL/7510

వినోదకరమైన పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని తప్పక గెలుపొందగలరు.
సహాయమునకు 70 మొత్తంగల నమూనా

11	21	16	22
14	24	13	19
20	10	23	17
25	15	18	12

మొదటి బహుమతి: ఒక రాజదూత్ స్కూటర్ (రాని)
రెండవ బహుమతి: ఆటోమాటిక్ కెమెరా మూడవ బహుమతి: (250 లేక అపైన) బ్యాండ్ ఆల్ వరల్డ్ ఫేమస్ (రాని) స్టర్‌ధర రు. 270/-లో సగంధర.
ప్రమోటర్ల తీర్మానము భాయమైనది.
11 (పదకొండు) నుంచి 25 (ఇరవైఅయిదు) వరకుగల అంకెలనువిలువగా, అడ్డముగా, నిలువుగా ఎటు కూడినా మొత్తం 74 (డెబ్బది నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై 16 ఖాళీ గడులను పూరించాలి అఫిషియల్ ఫలితములలో సరిపోయిన ఎంట్రీకి మొదటి బహుమతి ఇవ్వబడును బహుమతి పొందినవారు పోస్టేజి, ప్యాకింగ్ మరియు లైసెన్సు ఫీజు చెల్లించవలెను. ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.
ఆఖరి క్లోజింగ్ తేదీ 12-4-75 ఫలితం తేదీ: 14-4-75
ATCO., P. O Box No. 188, INDORE-1 (M. P.)

సినిమా వైభవం

మరపురాని మహాజ్వల ఘట్టం

దేశభాషల కెల్ల పురిటిగడ్డ పొందింది తేనెలొలుకు మన తెలుగు భాష!

శ్రీ జలగం వెంగళరావు ప్రభుత్వం ఈ భాష సమైక్యతను సాధించడానికి కృషి చేస్తున్నది. ప్రజలలో నవజైతన్యాన్ని, భావ సమైక్యతను తెలుగు దేశప్రగతికి పునాదులు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ప్రపంచ తెలుగు మహాసభల జరపటం ఆ ప్రయత్నాలలో ఒక్కటి.

తెలుగు జాతి చరిత్రలో మహాజ్వల ఘట్టంగా వర్ణించబడే విధంగా ఈ సభలు జరుగుతున్నాయి. వివిధ దేశాల నుండి వివిధ రాష్ట్రాల నుండి తెలుగు ప్రజల ప్రతినిధులు వచ్చి ఒకే వేదికపైన సమావేశం అవుతున్నారు.

ఈ చరిత్రాత్మకమైన మహాసభలకు సహాయార్థం తెలుగు సినిమా ఆర్టిస్టుల అసోసియేషన్ వారు 50 మంది సినీ కళాకారులు, 150 మంది టెక్నీషియన్లు ఆర్టిస్టులు, బస్సులలో ప్రయాణం చేసి వివిధ కేంద్రాలలో సాంస్కృతిక వినోద కార్యక్రమాలు జరిపి తోడ్పడినారు వారికి కృతజ్ఞతాభివందనాలు. అత్యంత జయప్రదంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమాలను వేలాది ప్రజలు తిలకించి ఆనందించారు. పలుప్రాంతాలలో ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తులు చేసారు. సమయం లేక సాధ్యపడలేదు. ఈ కొరత తీర్చడానికా అన్నట్లు శ్రీ పద్మనాభంగారు శ్రీ రేఖా-మురళీ ప్రొడక్షన్స్, లక్ష్మీఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వారి సహకారంతో చలన చిత్రంగా రూపొందించుట చాలా ముదావహం.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు దేశంలో విడుదల చేస్తున్న ఈ సినిమా వైభవం చిత్రాన్ని అశేష ప్రజానీకం చూచి ఆనందించి ఆదరించగలరని ఆశిస్తున్నాను.

నిర్మాతలకు, కళాకారులకు అందరికీ అభినందనలు.

కుందేటి వెంకటకృష్ణమూర్తి
(దేవులపల్లి మామయ్య)

తారకరామా పిక్చర్స్ వారి
కథానాయకుని కథ
(దర్శకత్వం: డి. యోగానంద్ నిర్మాత: కె. డి. వి. ప్రసాద్, బి.ఇ.)
అందు: విజయా కంబైన్స్, సైజం: శ్రీతారకరామా థియేటర్స్, వీడియో: విజయలక్ష్మీ మూవీస్, మైసూర్: సంతోష్ పిక్చర్స్
Vijaya